మా క్రొత్త ప్రచురణలు

బాపిరాజు కథలు	(అడివి బాపిరాజు)	6 00
ఆనంద చేతన	(కేతవరపు రామకోటి శాస్త్రి)	1 00
అమృతాభిషేకము	(తెలంగాణా ప్రసిద్ధకవి 'దాశరథి')	1-50
పూలరాసిలో కారుచు	(దివ్య పత్రికాకర్)	3 00
ఆరుద్ర కథలు	(ఆరుద్ర)	3 00

వివరములకు :-
క్వాలిటీ పబ్లిషర్సు, విజయవాడ-2.

సంపుటం 12 సంచిక 189 రిజిష్టర్ నం. H 45 స్థాపితం

గోలకొండపత్రిక

19—7—1959 హైదరాబాద్ ఆదివారం సంపాదకుడు: ఎన్ నరోత్తమరెడ్డి ఎం.ఏ 4 పేజీలు 7 నయా పైసలు

H.S.C. హిందీ గైడ్ 1960
తెలుగు విద్యార్థులకు
(సాహిత్యదుర, కథాకుంజ్, మరియు హిందీ వ్యాకరణము)
ఇందులో కఠిన పదములకు అర్థములు, పరిచయములు, సారాంశములు, మరియు నూతన పద్ధతి ప్రశ్నలకు జవాబులు ప్రత్యేకత.
మీకు ఇంకా ఏ పుస్తకములు కావలసినను:—
దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు,
కిడ్డి అంబర్ బజార్: హైద్రాబాద్ 1.
H.O. శికింద్రాబాద్: B.O. వరంగల్లు

101062

రాష్ట్రపతికి కేరళ వాస్తవ స్థితిగతుల వివరణ

వేర్వేరుగా పద్మనాభన్, పట్టంతానుపిళ్లైల సమావేశం

తాము తెల్పిన అంశాల సావధానంగా రాష్ట్రపతి విన్నారని కేరళ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, జులై 18

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌తో కేరళ విమోచన సమర సమితి నాయకుడు మన్నాత్ పద్మనాభన్, పి. ఎస్. పి. నాయకుడు పట్టంతాను పిళ్లై వేర్వేరుగా కలసి కేరళ పరిస్థితిని నివేదించారు.

పిరు రాష్ట్రపతితో కేరళలో ప్రభుత్వ యంత్రాంగం పని చేయడం లేదని అక్కడ కేంద్రము జోక్యము కలిపించుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్ అలితో పద్మనాభన్ గతరాత్రి 40 నిముషాలసేపు మాట్లాడారు.

కేరళనుండి ఇక్కడికివచ్చినముగ్గురు సభ్యుల న్యాయవాదుల ప్రతినిధివర్గము వేటఉదయంత్రి సాదిక్ అలిని కలిసినది. నేడు పద్మనాభన్, పట్టంతానుపిళ్లై రెండు 45 నిముషాలసేపు భారతాధ్యక్షుని కలసి మాట్లాడినారు.

శ్రీపిళ్లై కేరళలో వెంటనే ఎన్నికలు జరిపించవలసినదిగా భారతాధ్యక్షుని కోరగా మన్నాత్ పద్మనాభన్ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని రద్దు చేయాలని లేనిచో ఆ ప్రభుత్వం పతనమయ్యేవరకు తమ ఆందోళన కొనసాగగలదని తెలిపారట.

పట్టంతానుపిళ్లై రాజేంద్ర ప్రసాదును ఒంటరిగానే కలిశాడు. పద్మనాభన్ మాత్రం తనకు దుబాసీగా కలాతిల్ వేలాయుధన్ నాయర్ నుతీసుకొనివెళ్ళాడు. వీరి సంప్రదింపుల్లో విమోచన సమర సమితి చర్యా సంఘ సభ్యుడు ఎమ్. సి. చెరియన్ గూడ పాల్గొన్నాడు. పద్మనాభన్ తనకు ప్రస్తుత కేరళ ప్రభుత్వ రాజ్యాంగ పరిస్థితి గూర్చి వివాదంలేదని కావలసినదల్లా కమ్యూనిస్టు ప్రభుత్వం వైదొలగడమేనని సూచించారు.

రాష్ట్రపతితో కలసిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పద్మనాభన్ కేరళ వాస్తవ పరిస్థితి నేడు ఏవిధంగా ఉన్నదో తాము రాజేంద్ర ప్రసాద్‌కు తెలిపామని అక్కడి ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందుల నివేదించామని అన్నారు. రాష్ట్రపతి తాము చెప్పినదల్లా సావధానంగా సానుభూతితో విన్నారన్నారు. పద్మనాభన్ ఆ తర్వాత హోం మంత్రి పండిత్ పంత్‌ను కలిశారు.

కేరళ రాష్ట్రంలో కేంద్రం జోక్యం కల్గించుకొనే పక్షంలో కమ్యూనిస్టులు ఏమీ ఇబ్బందిని కల్గించబోరని రాష్ట్రపతికి తాము తెలిపినటుల పట్టంతాను పిళ్లై పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు.

ప్రస్తుత మంత్రివర్గమే సంరక్షక మంత్రివర్గంగా పనిచేస్తూ దాని ఆధ్వర్యంలో జనరల్ ఎన్నికలు జరుగడాన్ని కేరళ పి.ఎస్.పి. అంగీకరించగలదా? అని ఒక విలేఖరి అడుగగా శ్రీపిళ్లై కమ్యూనిస్టు మంత్రివర్గం రాజీనామా చేయుటకు సిద్ధంగాలేదు కావున అట్టి ప్రశ్నయే ఏర్పడజాలదు అని అన్నారు- కమ్యూనిస్టులు అధికారంనుండి వైదొలగేవరకు తాము ఈ ఆందోళనను కొనసాగింపగలమన్నారు.

తాము భారతాధ్యక్షునితో జరిపిన సంప్రదింపుల దృష్ట్యా కేంద్రం కేరళ వ్యవహారంలో ఏవిధంగా వ్యవహరించగలదని మీరనుకుంటున్నారని అడుగగా ఈ ప్రశ్నకు సమాధానమివ్వనిరాకరించారు పిళ్ళై.

కేరళ న్యాయవాద ప్రతినిధి వర్గం నేడు హోంమంత్రి పండిత్‌జీని కలిసినది. కేరళలో కేంద్రం జోక్యం కల్గించుకొనడానికి రాజ్యాంగాన్ని అనుసరించి ఎట్టి ఆటంకంలేదని తాము చెప్పామని ఈ ప్రతినిధివర్గం పత్రికల వారికి తెలిపినది. కేంద్ర హోంమంత్రి కేరళ వ్యవహారాల సాకల్యంగా ఎరిగి ఉన్నారని ఏరాజకీయపక్షాలకు సిద్ధాంతాలకు చెందని ప్రజలు అధిక సంఖ్యాకంగా ఆ రాష్ట్రంలో శాంతిని, సాధారణ పరిస్థితులు నెలకొనడాన్ని ఆహ్వానిస్తున్నారని తాము హోం మంత్రికి తెలిపామన్నారు ఈ ప్రతినిధివర్గ సభ్యులు.

కేరళలో ఎన్నికలకు కమ్యూనిస్టులు అంగీకరించాలి

పార్లమెంటు స్వతంత్ర సభ్యుడు ఖదిల్కర్ అభిప్రాయం

ఎర్నాకులం, జులై 18

రాజ్యాంగం ప్రకారం మధ్యకాలపు ఎన్నికలు జరుపవలసిన అగత్యంలేకపోయినా కేరళలో ప్రతిపక్షాలు ప్రారంభించిన ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంయొక్క తీవ్రతను దృష్టిలోకి తీసుకొని ఇట్టిఎన్నికల జరుపడం సరియైన చర్య కాగలదని పార్లమెంటు స్వతంత్ర సభ్యుడు ఆర్. కె. ఖదిల్‌కర్ పేర్కొన్నారు.

కేరళ రాష్ట్రంలో ఏర్పడిన ప్రస్తుత ఉద్రిక్తస్థితిదృష్ట్యా ఇట్టి మార్గాన్ని అనుసరించడం సముచితమని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వీరు అన్నారు. ఎన్నికలే జరుపవలసివచ్చిన అందుకు కొన్ని తొలిచర్యలుతీసుకొనవలసి రాగలదు. కాని కాంగ్రెస్ హైకమాండ్ కేరళలోని తనయూనిటుకు అక్కడి కమ్యూనిస్టుపార్టీతో ఒకఅంగీకారానికి రావలసినదిగా సలహా ఇవ్వవలెను. ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీని నిర్లక్ష్యం చేయలేము. కమ్యూనిస్టుపార్టీకూడా భేదజాతికి పోకుండా మధ్యకాలపు ఎన్నికల కేంద్రంజోక్యాన్ని తిండికి తీసుకొనకూడదు. సాంఘిక పురోభివృద్ధికి దేశ ప్రగతికి ప్రజాస్వామిక శక్తుల బలపరచే ఉద్దేశముతో కమ్యూనిస్టుపార్టీ గూడా కాంగ్రెస్ హైకమాండ్‌తో కొంత సర్దుబాటుకు రావాలి కాంగ్రెస్ వాదులు కమ్యూనిస్టులు ఈ రాష్ట్రంలో కలసి కట్టుగా పునర్ నిర్మాణ బాధ్యతను నిర్వహించాలి" అని కోరారు శ్రీ ఖదిల్‌కర్.

సింగపూర్ వామపక్ష ప్రభుత్వం

సింగపూర్, జులై 18

సింగపూర్‌లోని వామపక్ష ప్రభుత్వం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ అధిపతిగాను నూరు మిలియన్ డాలర్ల అర్థిక అభివృద్ధి బోర్డు మేనేజర్‌గాను మాజీ కైదీ ఖేమ్స్‌పుతుచీరిని నియమించినది. మరొక మాజీకైదీ సి. వి. దేవన్ నాయర్ సింగపూర్ రేవు బోర్డు సభ్యునిగా నియమింపబడినారు.

గురుద్వారాల వ్యవహారాల పరిశీలన

నల్గురు సభ్యుల కమిటీ తొలి సమావేశం

చండిఘర్, జులై 18

నెహ్రూ తారాసింగ్ ఒప్పందాన్ని అనుసరించి ఏర్పరచబడిన నల్గురు సభ్యుల కమిటీ తొలిమారుగా సమావేశమై సిక్కు గురుద్వారాలలో ప్రభుత్వ జోక్యాన్ని నిర్లక్ష్యం చేయలేము. కమ్యూనిస్టుపార్టీకూడా భేదజాతికి పోకుండా మధ్యకాలపు ఎన్నికల కేంద్రంజోక్యాన్ని తిండికి తీసుకొనకూడదు. సాంఘిక పురోభివృద్ధికి దేశ ప్రగతికి ప్రజాస్వామిక శక్తుల బలపరచే ఉద్దేశముతో కమ్యూనిస్టుపార్టీ గూడా కాంగ్రెస్ హైకమాండ్‌తో కొంత సర్దుబాటుకు రావాలి కాంగ్రెస్ వాదులు కమ్యూనిస్టులు ఈ రాష్ట్రంలో కలసి కట్టుగా పునర్ నిర్మాణ బాధ్యతను నిర్వహించాలి" అని కోరారు శ్రీ ఖదిల్‌కర్.

భారతదేశంపట్ల అమెరికాలో సుహృద్భావం

డా॥ రాధాకృష్ణ అభిప్రాయం

న్యూయార్క్, జులై 18

భారతదేశంపట్ల అమెరికాలో సుహృద్భావం మిక్కుటంగానే ఉన్నదని భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఇక్కడి పి-టి- ఐ- విలేఖరితో అన్నారు.

ఆయన తొమ్మిది దినాల అమెరికా పర్యటన ముగించుకొని ఫ్రాంక్ ఫర్టు [ప. జర్మనీ] వెళ్ళారు— హవాయ్‌లో ఆయన నాల్గుదినాలు గడిపారు- హవాయ్‌లోని ఆరులక్షలమంది ప్రజల మధ్య సాంఘిక సామ్యం, మత సామరస్యం ఉన్నందుకు డా॥ రాధాకృష్ణ అభినందించారు- అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 50వ రాష్ట్రంలో చేరిన హవాయ్‌లో జపానీయులు, చైనీయులు, ఫిలిప్పీనీయులు, హవాయినీయులు, అమెరికన్‌లు ఉన్నారు.

డా॥ రాధాకృష్ణన్ వారము రోజులు ఫ్రాంక్ ఫర్టులో ఉండి బొంబాయికి వెళుతారు.

పద్మశాలి హాస్టల్

మేనేజింగ్ కమిటీ సభ్యుల వివరాలు

హైదరాబాద్, జులై 18

పద్మశాలి హాస్టల్ మేనేజింగ్ కమిటీకై ఈదగువ సభ్యుల హైదరాబాద్ ప్రాంతీయ పద్మశాలి మహాసభ నిర్వాహక కమిటీ నామినేట్ చేసినది.

ఎన్. వి. స్వామి ఇంజనీర్ అధ్యక్షులు, వి. శ్రీరాములు అడ్వొకేట్ కార్యదర్శి, జి- నారాయణ స్వామి, కొండా లక్ష్మణ్ బాపూజి, కాశీతం శ్రీరంగం, పి. శంకరయ్య, విఠల్ రావు పవర్ సభ్యులు.

శ్రీ ఢేబర్‌తో శ్రీ శంకర్ చర్చలు

మెమోరాండం విడుదలకై రాష్ట్రపతి అనుమతికి అభ్యర్థన

క్విలన్, జులై 18

కేరళ పి- సి- సి- అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు- ఎన్- ఢేబర్ ను గాంధీగ్రాంలో కలిసి చర్చించి గత రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత క్విలన్ చేరుకున్నారు. శ్రీ ఢేబర్‌తో తాను జరిపిన చర్చల వివరాలను ఆయన తెలుప నిరాకరించారు. కాంగ్రెసు సంస్థను గురించి కేరళ ఇటీవలి పరిస్థితిని గురించి తాము ప్రయివేటుగా చర్చలు జరిపామని మాత్రం శ్రీ శంకర్ సూచించారు.

శ్రీ ఢేబర్ సలహాపై తాము రాష్ట్రపతికి అందజేసిన మెమోరాండాన్ని పత్రికలకు విడుదల చేయడానికై రాష్ట్రపతి అనుమతిని తాను కోరానని రాష్ట్రపతినుండి నేడో రేపో జవాబు వస్తుందనుకుంటున్నానని కూడా శ్రీ శంకర్ అన్నారు.

కేరళ వ్యవహారాలపై కమ్యూనిస్టులు జరుపుతున్న ప్రచారాన్ని ఎదుర్కొడానికై త్వరలో తాను అన్ని రాష్ట్రాల రాజధానుల్లో పర్యటించదలిచినట్లు ఆయన తెలిపారు. దేశంలోని కొన్ని ప్రధాన స్థలాలకు యీ ఉద్దేశంతోనే రెండు జట్లుగా కాంగ్రెసువారు పంపబడుతారని కూడా ఆయన అన్నారు.

కాసీంకా కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ తీర్మానాన్ని పరిశీలించలేదని మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు.

భూమి తగాదాలో ఇరువురికి తీవ్రమైన గాయాలు

ములుగు తాలూకాలో జరిగిన సంఘటన

హైదరాబాద్, జులై 18

ములుగు తాలూకా గనపూర్‌లో నేడు నెల 14 వ తేదీన జరిగిన కొట్లాట సందర్భంగా వరంగల్ పోలీసు ధర్మారావును మరో తొమ్మిది మందిని అరెస్టుచేసినది. ఒక భూమి తగాదాలో రక్షిత కౌలుదారును భూమినుండి ఖాళీ చేయించుటకై ప్రయత్నం జరిగినది. ఈ కొట్లాటలో చిన్న వీరయ్య వెంకడు నిర్దాక్షిణ్యంగా కొట్టబడినారు. వీరు ప్రస్తుతం ములుగు ఆస్పత్రిలో చేర్చబడినారు. ధర్మరావును మరో ఆరుగురిని మేజిస్ట్రేటు లెయిలుపై విడుదలచేసి ఈ కేసు పరిష్కారం అయ్యేవరకు గనపూర్ వెళ్ళవద్దని ఆదేశించాడు.

నది దాటబోయి దుర్మరణం

పూనా, జులై 18

పొంగి ప్రవహిస్తున్న ముఠానదిని దాటబోయి కొట్టుకొనిపోయి దుర్మరణం పాలయిన ఇద్దరు జాలరిలో ఒకని శవం మూడు రోజులు వెదకిన మీదట గత రాత్రి దొరికినది.

కేరళలో భారీ వర్షాలు

క్విలన్, త్రివేంద్రం ప్రాంతాల్లో పలుపురికి నిరాశ్రయత

క్విలన్, జులై 18

గడచిన రెండు దినాలుగా యీ ప్రాంతంలో తీవ్రమైన భారీవర్షాలు పడి క్విలన్‌లోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైపోయాయి. ఒక్కనిన్నటి రోజునే యిక్కడ 5.2 అంగుళాల వర్షం పడింది. నగరంలోని భంగీశాల నీలో 50 గుడిసెల వరకూ మూడడుగులలోతు నీళ్ళలో మునిగి ఉన్నాయి. శాంతికులంగర, కిలికొల్లూరు అను ప్రాంతాలుకూడా ఇలాగే నీటమునిగిపోయాయి. ముస్సిపాల్టీ అధికారులు వరదనీటిని పంపులతో తోడిస్తున్నారు.

తక్షణ సహాయతా చర్యగా వరద బాధితులకు కర్రపెండలం వరుగు, పాలపొడి సప్లయిచేస్తున్నారు.

తూర్పు కల్లాడ గ్రామానికి చెందిన 150 ఎకరాల వరిపొలం నీట మునిగిపోయిందని మరోవార్త చేరింది. గండ్ల మూలంగా మరో 450 ఎకరాలపంట చేలకు ప్రమాదం వాటిల్లగలదని తెలిసి ఇంజనీర్లువెళ్ళి మరమ్మతులు సాగిస్తున్నారు.

త్రివేంద్రం దాని పరిసరాల్లోనూ కూడా భారీవర్షాలకు 150 కుటీరాలు కూలిపోయి వెయ్యిమంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా కోస్తాప్రాంతాల్లో యీ వర్షపుదెబ్బ బాగా తాకింది. నేటినుండి యీ వరద ప్రాంతాల్లో వాల్గయిరు గంజి కేంద్రాలు కూడా తెరిచే ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇక్కడకూడా నిన్న 4.5 అంగుళాల వర్షం కురిసింది.

రాకెట్‌లు-క్షిపణుల ప్రయోగంలో యు. ఎస్. వెనుకంజ

వాషింగ్టన్, జులై 18

గడచిన కొన్ని నెలలు రాకెట్‌లు మరియు క్షిపణుల ప్రయోగంలో యునైటెడ్ స్టేట్సు విఫలతను పొందుతుండటం ఇక్కడ ఆందోళనను కలిగిస్తున్నది.

ఈ వారంలో మూడు రోజులలో రెండు సైనిక ప్రయోగ క్షిపణులు ఒక అతిపెద్ద అట్లాస్ క్షిపణి ఒక కృత్రిమ భూ ఉపగ్రహం ఒక పరిశోధన రాకెట్‌ల ప్రయోగాలు విఫలమైనవి. దీనిపై వాషింగ్‌టన్ పోస్టు ఆందోళనను ప్రకటిస్తూ వ్యాఖ్యానించినది.ంప్యా ఈరంగంలో పురోగామిగా ఉండటం యునైటెడ్ స్టేట్సు వర్గాలకు అధిక ఆందోళన కారకమవుతున్నది.

కేరళ ఉద్యమం పలుచబడుతున్నది

కేరళ రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరి వివరణ

తిరువనంతపురం, జులై 18

కేరళలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం క్షీణించిపోతున్నదని ప్రభుత్వం దీనిని విజయవంతంగా ఎదుర్కొనగలదని కేరళ రెవెన్యూ మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి ఇక్కడ తెలిపారు.

కేంద్రం జోక్యం కల్పించుకొనగలదన్న ఆశతో ఇక్కడ ప్రతిపక్షాలు ఉద్యమాన్ని ప్రారంభించాయని కాని వారి ఆశ అశగానే ఉండిపోయిందని అన్నారు శ్రీమతి గౌరి. విద్య మరియు భూసంస్కరణల చట్టాల ఆధారంగా ప్రారంభింపబడిన ప్రతిపక్షాల ఆందోళనను స్వాతంత్ర్యలిక్ లు భూస్వాములు కొంతమంది లాయర్లు కాంగ్రెసు వాదులు బలపరుస్తున్నారన్నారు.

కాలింపాంగ్‌లో మరణాలు

కలకత్తా, జులై 17

అధికవర్షాలు మరియు కొండరాళ్లు కూలి పడటంవల్ల కాలింపాంగ్ ప్రాంతములో గతవారం 28 మంది మరణించారు.

డిమాండ్ల పత్రం సమర్పణ సంకల్పం

25 నవంబర్‌ను 'జనవాణి' దివసంగాజరుపాలని సోషలిస్టుపార్టీ నిర్ణయం

హైదరాబాద్, జులై 18

నవంబర్ 25వ తేదీని జనవాణి దివసముగా పరిగణింప సోషలిస్టుపార్టి జాతీయ కమిటీ నిర్ణయించినది.

ఆరోజు ఈ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఒక డిమాండ్ల పత్రాన్ని ప్రధాని నెహ్రూకు సమర్పించుటకు ఢిల్లీకి బయలు దేరగలరు. ధరలు, కులములు, భాషలగూర్చి ప్రభుత్వం కొన్నినిర్దిష్టమైన విధానాల అవలంబించాలని ఈ డిమాండ్ల పత్రం ద్వారా కోరబడగలదు. 1960 లో జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించుటకు సోషలిస్టుపార్టీ ఈమధ్య బనారస్ మహాసభలో తీసుకొన్న నిర్ణయానికి ఇది తొలిచర్య కాగలదు.

1959 డిసెంబర్ 29, 30, 31 తేదీలలో పార్టీజాతీయ మహాసభ కోయంబత్తూర్‌లో జరుగగలదు. గౌహతిలో అక్టోబరు 23, 24, 25 లలో పార్టీ జాతీయ కమిటీ సమావేశమైనప్పుడు ఈ మహాసభల కార్యక్రమం రూపొందించబడగలదు.

పుసాన్ స్టేడియంలో ప్రమాదం

మృతుల సంఖ్య 67 కు పెరుగుదల

సియోల్, జులై 18

నిన్న ఓపెన్ ఎయిర్ నాటక ప్రదర్శనం పుసాన్ స్టేడియంలో జరుగుచుండగా తీవ్రమైన గాలి వాన సంభవించినందున ప్రజలు త్రొక్కిసలాడటంలో మరణించిన వారి సంఖ్య 67 కు పెరిగినది.

వ్యాసజయంతి

సికింద్రాబాద్, జులై 18

సోమవారం ది. 20-7-'59 సాయంత్రము 6 30 గం. శ్రీబుర్గుల మహాదేవ్ హాలులో, భారతీయ రచయితల ఆధ్వర్యాన మహర్షి వ్యాస జయంతి జరుపబడును. అధ్యక్షులుగా గౌ॥ శ్రీ ఎ. భగవంతరావు [దేవాదాయ, లఘు పరిశ్రమల శాఖా మాత్యులు] ఉందురు. ఉపన్యాసకులు: శ్రీరామణి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు, శ్రీ డా. మారేమండ రామారావు గారు ఎం. ఎ. పి-హెచ్-డి, శ్రీ వేదరత్న ఘనపాఠి శ్రీ మాన్ సంతానగోపాలాచార్యులుగారు, శ్రీ డా. పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు ఎమ్. ఎ. పి- హెచ్- డి, సాహిత్యరత్న శ్రీ ఖండారు సదాశివరావు గారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

ఏర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు ఎలక్షన్ కమిషన్ పిలుపు

న్యూఢిల్లీ, జులై 18

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడిన మంథెన వెంకట సూర్య నుబ్బరాజు స్థానే రాష్ట్ర శాసన మండలికి 1959 ఆగస్టు 14 లోగా ఒక సభ్యుని ఎన్నుకోవలసినదిగా ఎలక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులకోరినది. ఈస్థానానికి నామినేషన్‌లు దాఖల్ చేయవలసిన తుది తేదీ జులై 25 స్క్రూటినీ జులై 27 ఉపసంహరణకు గడువు జులై 3; అవసరమైనచో పోలింగ్ ఆగస్టు 10 వ తేదీన జరుగుతుంది.

భారత యువజనుల సాగర యాత్ర

సెప్టెంబర్ 15 నుండి ప్రారంభం

అలహాబాద్, జులై 18

దేశపు అన్నిభాగాలనుండి నాలుగు వందల మంది యువకులు ఒక నెల పాటు సాగర దర్శన యాత్రను జరుపగలరు.ఎ-ఐ-సి-సి- యువజనశాఖ ఈ యాత్రను నిర్వహించుచున్నది. నముద్రపు కోస్తాపట్టణాల సందర్శన మన దేశపు పొరుగు దేశాల పర్యటన ఈ సాగర యాత్రలోచేరి ఉంటాయి.

సెప్టెంబర్ 15 నుండి ఈ యాత్రి ప్రారంభమవుతుందని ఆశింపబడుచున్నది

మైకాఉత్పత్తి, ఎగుమతి దారుల సదస్సు

బిహార్‌లోని గిరిడిలో

కలకత్తా, జులై 18

బిహార్‌లోని గిరిడిలో ఆగస్టు 8 వ తేదీన అఖిలభారత మైకాగనుల యజమానులు మరియు మైకా ఎగుమతి దారుల కన్వెన్షన్ జరుగగలదు.బిహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీకృష్ణసిన్హా దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రధాన అతిథిగా పాల్గొంటారు.

ఐదు కేరళ పత్రికలపై పోలీస్ కేసులు

కొందరు రాజకీయ నాయకులపై

గూడా

త్రివేంద్రమ్, జులై 18

కేరళలోని ఐదు మలయాళ దిన పత్రికలసంపాదకులు ప్రచురణకర్తలపై అత్యంతరకరమైన వార్తలు ప్రచురించారని పోలీసులు కేసులు పెట్టారు. ఇంకా పోలీసులు కేరళ రాజకీయ నాయకులు వనంపల్లి గోవిందమీనన్, మన్నాత్ పద్మనాభన్ మిస్టర్ జేబీ జాన్‌లపై అత్యంతరకరమైన ప్రసంగాలు చేశారని కేసుల దిబ్బిరుచేశారు. పోలీసులు కేసులుపెట్టిన వార్తా పత్రికలు దీపిక సంపాదకుడు రివరెండ్ ఫాదర్ అంతోని మలయాళ మనోరమ సంపాదకుడు కె-ఎమ్-చెరియన్, కేరళ భూషణం సంపాదకుడు ఎ-వి-జార్జు [ఇవన్నీ కొట్టాయంనుండి వెలువడే పత్రికలు కేరళ జనత సంపాదకుడు పట్టం తాను పిళ్ళై, కౌముది సంపాదకుడు కె. బాలకృష్ణన్.

ఇండో-పాక్ వాణిజ్య సంప్రదింపులు

కొత్తఢిల్లీ, జులై 18

ఈనెల 22 న ఢిల్లీలో సెక్రెటేరియట్ స్థాయిలో ఇండోపాక్ సంప్రదింపులు ఉభయదేశాలు 1957 లో చేసుకొన్న వాణిజ్యఒప్పందాన్నిగూర్చి ప్రారంభమవుతవి. ఈసంప్రదింపులలో భారత ప్రతినిధివర్గానికి కె.టి. సజార్ వాలా నాయకత్వం వహిస్తారు.

కంకర రాతి కార్మికసంఘ అధ్యక్షుని హత్య

కలకత్తా, జులై 18

బావులియా కంకరరాతి కార్మికుల సంఘం [ఐ. ఎన్. టి. యు. సి] అధ్యక్షునిగా ఎన్నికయిన మహావీర్ సింగ్‌ను ఎవరో దుండగీండ్రు కాల్చిచంపారని అధికారికంగా తెలుస్తున్నది.

"చౌఖాంబా" వారపత్రిక

ఆర్థ్యాన డాక్టర్ రాం మనోహర్ లోహియా "ప్రజలభాషా విధాన పథంలో" అను విషయంమీద 19 వ తేదీ సాయింత్రం 6 గంటలకు సుల్తాన్ బజారు వై.ఎం ఐ.ఎస్. హాల్లో ఉపన్యసిస్తారు.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి.బాలయ్య అండ్ సన్స్
కాచిగూడ రోడ్. హైద్రాబాదు. ఎ.పి.
ఫోన్: 2480

గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను గూర్చి రాజబహద్దుర్ వెల్లడి

మద్రాస్, జులై 18

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను శీఘ్రతరంగా అభివృద్ధి పరచుటకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రవాణా కమ్యూనికేషన్ల స్టేటుమంత్రి రాజ్‌బహద్దుర్ మద్రాసు రాష్ట్ర హైవే ఇంజనీర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇక్కడ వెల్లడి చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధికై తలపెట్టనున్న పథకాన్ని అనుసరించి ఈరోడ్ల నిర్మాణ వ్యయం ముగ్గురి మధ్య పంచబడగలదని అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రాంత ప్రజలు ఈ వ్యయాన్ని భరించవలసి ఉంటుందని శ్రీరాజబహద్దుర్ అన్నారు.గ్రామీణ ప్రాంతాల అవసరాలబట్టి జిల్లా లేక డివిజన్ ప్రాతిపదికపై రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లానులను వానికయ్యే వ్యయపు అంచనాలను తయారు చేయగలవని గూడా వీరు సూచించారు.

కచ్ జిల్లాలో వరదలవల్ల నష్టం

17 మంది మృతి, రు. 60 లక్షల నష్టం

రాజ్‌కోట్, జులై 18

కచ్ జిల్లాలో ఈ వారం కురిసిన అధికవర్షాలు మరియు వరదలవల్ల 17 మంది చనిపోయారని, దాదాపు 40 నుండి 50 లక్షల నష్టం సంభవించినది.

బొంబాయి రాష్ట్ర పి. డబ్ల్యు. డి. ఉపమంత్రి ప్రేమ్‌జీభవాన్‌జీ ఢాకర్ భుజ్‌నుండి బొంబాయి వెళ్ళుతూ కచ్ జిల్లాలో జరిగిన నష్టాన్నిగూర్చి పై విధంగా తెలిపారు. ఈ అతివృష్టి ప్రమాదంలో భుజ్‌లో ఎనమిదిమంది. మాండ్విలో ఐదుగురు. లాఖ్‌పాత్‌లో ఒకరు చనిపోయారని వివరాలు తెలిపారు.

46 ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వ పరం

వినుకొండ తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సమావేశంలో నిర్ణయం

వినుకొండ, జులై 18

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలోని ఈ ప్రాథమిక పాఠశాలల మేనేజిమెంట్లు తమ పాఠశాలలను ప్రభుత్వానికి స్వాధీన పరచడానికి అంగీకరించాయి

ప్రాథమికోపాధ్యాయుల సమావేశం జులై 12 న టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ డి- వి- సుబ్బారావు అధ్యక్షతన జరిగినప్పుడు యీ నిర్ణయం ప్రకటించ బడింది.

ఈ సమావేశంలో కేరళ విద్యా చట్టాన్ని ఉగ్గడించడం జరిగింది.

నెల్లూరు జిల్లా పొదిలి తాలూకా ప్రాథమికోపాధ్యాయులు అన్ని విద్యాస్థాయిల్లోనూ తమ విద్యార్థులకు ఫీజీపుల్సు కావాలని కోరారు. చనిపోయిన టీచర్ల పిల్లలకు. రిటైరైన టీచర్ల పిల్లలకుకూడా యీ సౌకర్యాన్ని విస్తరింపజేయాలని కూడా వీరుకోరారు. పొదిలిలో యీ ప్రాథమికోపాధ్యాయుల సమావేశం జులై 4,5 తేదీలలో జరిగింది. ఉపాధ్యాయులకు ఉచితభోజనం, పెన్షన్ సౌకర్యాలుండాలనీ రిటైర్మెంటు వయస్సు 60 సంవత్సరాలుగా ఉండాలనీ కూడా వీరు కోరుతూ తీర్మానించారు.

ఔషధంగా సౌరశక్తి వినియోగం

మాస్కో, జులై 18

సోవియట్ డాక్టర్లు సౌరశక్తిని ఔషధంగా వినియోగించడం మొదలు పెట్టేరు. సూర్యకిరణాలు వ్యాధులను చికిత్స చేయగలవని అందరికి తెలుసు. సూర్యకిరణాలను ఒక కట్టుగా కేంద్రీకరించినట్లయితే వాటిని చికిత్సకు వుపయోగించవచ్చునని కనిపెట్టి వ్లాడిమిర్ బుర్మన్ అనే సోవియట్ శాస్త్రజ్ఞుడు యిందుకు ఒక సోలార్ రిఫ్లెక్టర్ ను తయారుచేశాడు. సూర్యకిరణాలతో వాతనొప్పులు, ఆస్తమ, అనేక చర్మవ్యాధులు మొదలైన వాటిని కుదర్చవచ్చును.

ప్రస్తుతం, యీ శాస్త్రజ్ఞుడు తయారుచేసిన పరికరం అనేక సోవియట్ నగరాలలో వుపయోగించ బడుతూంది.

శ్రీ రవీంద్ర గ్రంథాలయ వార్షికోత్సవము

పామర్రు, జులై 18

శ్రీ చాగంటి శరభయ్య అధ్యక్షతను శ్రీ రవీంద్ర గ్రంథాలయ వార్షికోత్సవము జరిగింది. గ్రంథాలయముల ప్రయోజనముల గురించి శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, టి. వీరాంజనేయులు గార్లు ఉగ్గడించారు. త్వరలో గ్రంథాలయ శాసనమును చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిని గోరుచు తీర్మానము గావించారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరుగారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్ఛనుఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్
నాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాద్.

ఏజంట్లు కావలెను

మా 1960, అందమైన బొమ్మల క్యాలండర్ల ఆర్డర్లు సంపాదించుటకు మంచి కమీషన్ పద్ధతులపై ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి:-

హిందూస్థాన్ ఆర్ట్ ఎంగ్రేవింగ్ కంపెని ప్రయివేట్ లిమిటెడ్
పోస్టుబాక్స్ నెం. 10832
కలకత్తా-9.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జూలై 19

ఆదివారము

సంస్కృత భాషావ్యాప్తి

సంస్కృత భాషా వ్యాప్తిని, అభివృద్ధిని ప్రోత్సహించుటభారత ప్రభుత్వ విధానమై యున్నది. కొంత కాలము క్రింద భారత ప్రభుత్వము సంస్కృతకమిషన్‌ను ఒక దానిని నియమించి, యీ విషయమై తగు సూచనలుచేయవలెననికోరియుండెను. సంస్కృత కమిషన్ దేశమంతటను పర్యటన గావించి, సమగ్రపరిశీలనచేసి, ఒక నివేదికను సమర్పించినది. ఆ నివేదికలో కొన్ని సూచనలు చేయబడినవి. అఖిలభారత స్థాయిలో ఒక సంస్కృతబోర్డును నెలకొల్పవలెననునది అందులో నొక సూచన. సంస్కృతకమిషన్ సూచనలు అమలు చేయుటలో ప్రథమ చర్యగా భారత ప్రభుత్వము, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పదవీ విరమణ గావించిన, శ్రీ పతంజలి శాస్త్రి గారి అధ్యక్షతన ఒక సంస్కృత బోర్డును నెలకొల్పినది. ఇదిసంతోషకరమైన సంగతి.

ఈ బోర్డు భారత ప్రభుత్వానికి సంస్కృత భాషాభివృద్ధిని గూర్చి వ్యాప్తినిగూర్చి సలహాలను యీయగలదు. సంస్కృతభాషా బోధనావిధానాలను గూర్చి, పరీక్షలను గూర్చి, డిగ్రీలనుగూర్చి పాఠ్య ప్రణాళికలనుగూర్చి వివిధ దశలలో అనుసరించవలసిన పద్ధతులనుగూర్చి యీ బోర్డువారి సలహా ప్రకారము భారతప్రభుత్వము తగిన చర్యలను తీసికొనగలదు. సంస్కృత భాషలో పరిశోధన, అందుకొరకు యిచ్చు ఉపకారవేతనాల విషయమై యీ బోర్డువారి సిఫారసులను భారత ప్రభుత్వము పాటించగలదు. ప్రతిసంవత్సరము భారత ప్రభుత్వము సంస్కృత విద్వాంసులకు, పారితోషికములను యిచ్చుచున్నది. ఈ విషయమై కూడ ప్రస్తుత సంస్కృతబోర్డు సలహాలను, భారత ప్రభుత్వము గణించగలదు. ఈ విధముగా యీ బోర్డుకు చాల అధికారాలు యీయబడినవి. ఈబోర్డు సక్రమముగా పనిజేసి సంస్కృత భాషాభివృద్ధికి మంచి దోహదము కలుగజేయగలదని ఆశించుచున్నాము.

భారతీయ భాషలన్నింటి మీద, కొంచెము హెచ్చుగనో, తక్కువగనో, సంస్కృత భాషా ప్రభావము కలదు. భారతీయ సాహిత్యము లందు చక్కని పాండిత్యము గడించవలెననినచో సంస్కృతభాషలో మంచి పరిచయము మిక్కిలి అవసరము. దేశభాషాభివృద్ధికిసర్వత్ర ప్రాధాన్యము యీయబడుచున్న యీ కాలమునందు మరియు ప్రస్తుత అవసరాలలో సంస్కృత భాషా బోధనకు గూడ మంచియేర్పాటులు జరుగవలసిన అవశ్యకత ఎంతయోకలదు. సంస్కృత భాషా బోధనమునకు రెండు పద్ధతులు కలవు. మొదటిది పూర్వపు పాఠశాలపద్ధతి. రెండవది ఆధునికపద్ధతి. ఈ రెండు పద్ధతులనుగూడ సమానముగా ప్రోత్సహించవలసిన అవసరము కలదు. అనేక శతాబ్దాలనుండి సంస్కృత భాషాభివృద్ధి కుంటుపడిపోయినది. ఈ లోటునునివారించి, సంస్కృతభాషలో కూలంకష పాండిత్యమును, మరియు పరిశోధనను ప్రోత్సహించి, సంస్కృతములో దాగుకొనియున్న ప్రాచీన విజ్ఞానమును, ఆధునిక విజ్ఞానముతో సమన్వయించు కృషికి ప్రత్యేక ప్రాధాన్యము నీయవలసియుండును.

ఇందుకు తోడుగా దేశములో సంస్కృత భాషాప్రచారము బహుళముగా జరుగవలసియుండును. ఇందుకొరకు ప్రస్తుతముపని జేయుచున్న సంస్కృత ప్రచార సంస్థలనుగూడ ప్రోత్సహించవలసి యుండును. ఇప్పటివరకు సంస్కృత జ్ఞానము కొంత మందికి మాత్రమే పరిమితమై యున్నది ఇకముందు సంస్కృత భాషాధ్యయనము యొక్క అవకాశము సర్వజనులకు లభించు యేర్పాటు జరుగవలసి యుండును. హైదరాబాదు నగరములోని సంస్కృత కౌన్సిల్ అనేక పాఠశాలలను స్థాపించి సంస్కృతభాషా ప్రచారము కొరకు గావించుచున్న కృషి ప్రశంసనీయమైయున్నది. ఈ కౌన్సిల్ నిర్వహించుచున్న పాఠశాలలలో సమస్త జనులకు కులము, మతము అను భేదము యేమాత్రమును లేక ప్రవేశము యీయబడి, విద్యాబోధన చేయబడుచున్నది. ఇది మిక్కిలి అభినందనీయము. ఈ కౌన్సిల్ వంటి సంస్థల కృషిని రాష్ట్ర ప్రభుత్వములుమరియు కేంద్రప్రభుత్వము ప్రోత్సహించవలసిన అవసరము కలదు. కేంద్రప్రభుత్వము నియమించిన సంస్కృత బోర్డు దేశములో సంస్కృత భాషావ్యాప్తికి మరియుసంస్కృతభాషలో పరిశోధనకు గట్టికృషి గావించగలదని ఆశించుచున్నాము. ఈ బోర్డు ని యామకముతో సంస్కృత భాషా వ్యాప్తి చరిత్రలో ఒకనూతన అధ్యాయము ప్రారంభ మగుచున్నది.

క్యూబా అధ్యక్షుడు ఉరుఫియా రాజీనామా

ప్రధాని ఫిడెల్ కాస్ట్రో రాజీనామా ఇస్తున్న సమయంలోనే అకస్మాత్ ప్రకటన

హవానా, జులై 18

క్యూబా విప్లవవాద ప్రధాని డా॥ ఫిడెల్ కాస్ట్రో నిన్న తన పదవికి రాజీనామా ఇచ్చాడు. ఆయన తన రాజీనామాను ప్రకటిస్తూ క్యూబాఅధ్యక్షునిపై టెలికాస్టు ప్రసంగంలో విమర్శిస్తున్న సమయంలోనే అకస్మాత్తుగా క్యూబా అధ్యక్షుడు మాన్యూల్ ఉరుఫియా కూడా తన రాజీనామాను ప్రకటించాడు.

మునుపు క్యూబా అధ్యక్షుడు బాటిస్టాకు వ్యతిరేకంగా విప్లవాన్ని నడిపిన 31 సంవత్సరాల లాయర్ ఫిడెల్ కాస్ట్రో గతరాత్రి తన రాజీనామాను ప్రకటించి క్యూబా ప్రస్తుతాధ్యక్షుడు డా॥ ఉరుఫియా కొత్త విప్లవవాద చట్టాలను ఆమోదించడానికి జాప్యం చేస్తున్నాడనీ అంతేకాక తనను కమ్యూనిస్టుగా చిత్రించాలని ప్రయత్నిస్తున్నాడనీ ఆరోపించాడు. డా॥ ఉరుఫియా [58] మాజీ న్యాయమూర్తి, ఈయన ప్రవాసంలో ఉండగా ఫిడెల్ కాస్ట్రోయే పిలిపించి తెచ్చి అధ్యక్షుని కావించాడు.

ఇంతకు మునుపు ఉరుఫియా తాను రాజీనామా నివ్వబోనని ప్రకటించి ఉండి కూడా కాస్ట్రో ప్రసంగం విని తాను వెంటనే రాజీనామా ఇస్తున్నట్లు ప్రాణి పంపాడు.

టెలివిజన్ ఎనౌన్సర్ కాస్ట్రో రాజీనామా ప్రసంగాన్ని మధ్యలో ఆపివేసి ఉరుఫియా రాజీనామాను ప్రకటించాడు.

వెంటనే కాస్ట్రో "దీనితో సమస్యలన్నీ తీరాయి" అని వ్యాఖ్యానించి వెంటనే మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసి కొత్త విప్లవవాద చట్టాలకు సంబంధించిన న్యాయశాఖా మంత్రి సెనార్ ఓస్వాల్డు డార్టికాస్‌ను క్యూబా అధ్యక్షునిగా నియమించాడు.

ఈ లోగా ఉరుఫియా క్యూబా సర్వసేనాని కాస్ట్రో సోదరుడు అగుస్టావుల్‌ను పిలిపించి తనను తన కుటుంబాన్ని సురక్షితంగా తన ఇంటికి చేర్చాల్సిందనీ, తాను క్యూబా విడిచిపోవనీ చెప్పాడు.

అసలిప్పుడు కాస్ట్రో పదవివదిలిపోతే అధికారికంగా తేలలేదు. అయినా కాస్ట్రోయే ప్రధానిగా ఉండాలనీ ఉరుఫియా రాజీనామా ఇవ్వాలనీ కోరుతూ టెలివిజన్ స్టేషన్‌కు వేలాది లేఖలు వస్తున్నట్లు ప్రకటింపబడింది- కాస్ట్రో ఐదునెలల క్రితమే ప్రధాని అయ్యాడు.

ఇది ఇలా ఉండగా డొమినికన్ రిపబ్లిక్ రాజధాని నుండి రహస్యంగా అమెరికా పారిపోవ ప్రయత్నించిన క్యూబా మాజీ అధ్యక్షుడు బాటిస్టాను పోలీసులు నిరోధించారు. అమెరికాకు రానివ్వవలసిందిగా బాటిస్టా పెట్టుకున్న దరఖాస్తును తాము పరిశీలిస్తున్నామని అమెరికా స్టేటుశాఖ అధికారులు ప్రకటించారు.

వ్యవసాయ కూలీల కనీస వేతనం రూపాయిన్నర

పిడుగురాళ్ళలో వివిధపార్టీల ప్రతినిధుల అభిప్రాయం

గుంటూరు, జులై 18

వ్యవసాయ కార్మికుల కనీసవేతన సంఘం గుంటూరుజిల్లాపిడుగురాళ్ళకు వచ్చినప్పుడు వివిధ పార్టీలు, సంస్థల ప్రతినిధులు సాక్ష్యమిస్తూ వ్యవసాయ కూలీలకు రోజుకు రూపాయిన్నర కూలిని నిర్ణయించాలని ఏకగ్రీవంగా సూచించారు-

రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటుచేసిన యీసంఘం ప్రజాభిప్రాయ సేకరణకుగాను రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో పర్యటిస్తున్నది-

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం.ఎల్-ఏ.) ధాన్యం ధరకుగలసరైన నిష్పత్తిలో యీకూలీ నిరయం జరగాలని సూచించారు. అంటే ధాన్యం బస్తా ధర ఎన్ని రూపాయలైతే కూలీ అన్ని అణాలుండాలని ఆయన అన్నారు. దేశమంతటా యీ వేతనం ఒకటిగానే ఉండాలని ఆయనచెప్పారు.

జెనీవా చర్చల్లో ఇంకా ప్రతిష్టంభన

జెనీవా, జులై 18

నిన్న జెనీవాలో విదేశాంగ మంత్రులు రెండున్నర గంటలసేపు ప్రత్యేకంగా రహస్య చర్చలు జరిపారు. ఒకవిందు సందర్భంగా జరిగిన యీ చర్చలు పాశ్చాత్య రాజ్యాల వారికి ప్రోత్సాహ సూచకంగా కనిపించలేదు గాని ఒక సోవియటు ప్రతినిధిమాత్రం "మంచిసరుకుగల సమావేశమే" అని వ్యాఖ్యానించారు.

బెర్లిన్ పరిష్కారాన్ని గూర్చిగాని అఖిల జర్మన్ కమిటీ ఏర్పాటుకు చెందిన రష్యా ప్రతిపాదనలగూర్చిగాని యీ చర్చల్లో ఏమీ ప్రగతి సాధించబడలేదని పేర్కొంటూ పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు నిరాశనేవ్యక్తం చేశారు. రష్యా ప్రతినిధి నిరాశ ఏమీ లేదనీ ఇరువక్షాలవారూ తమ తమ అభిప్రాయాలను స్పష్టంచేసుకొన్నారనీ అన్నాడు. వారు సన్నిహితులైనదీ లేనిదీ మాత్రం ఆతడు చెప్పలేదు.

నిన్న జరిగిన తీరునే సోమవారం వాడు కూడా సెల్విన్ లాయడ్ అధ్యక్షతన మళ్ళీ ప్రత్యేక రహస్య చర్చలు జరుపడానికివిదేశాంగమంత్రులందరూ అంగీకరించారు.

గురువారంనాడుబహిరంగచర్చలు జరపాలన్న గ్రోమికో కోర్కె కూడా ఆమోదించబడింది. రెండోసారిగా జెనీవా చర్చలు గత సోమవారం ప్రారంభమైన తర్వాత ఇది వాలుగో బహిరంగచర్చ సమావేశం కాగలదు.

ఫ్రెంచి ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ప్రతిష్టంభన ఇంకా తొలగలేదనీ అయితే యిదే మొదటి రహస్య చర్చాసమావేశం గనుక గ్రోమికో ఒక్కసారిగా లొంగివస్తాడని తామూ అనుకోలేదనీ అన్నారు.

కేరళ కమ్యూనిస్టుల 'ప్రజాస్వామ్య బండారం'

విచారణ సంఘాన్ని నియమిస్తే తేలగలదని శ్రీ అశోక మెహతా

కలకత్తా, జులై 18

'కేరళ ప్రభుత్వ వ్యవహారాలను విచారించడానికి గనుక ఏదైనా కమిటీని వేస్తే కేరళలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలద్వారా ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకున్నది ప్రజాస్వామ్యాన్ని ధ్వంసపరచడానికే అని తేలుతుంది' అని శ్రీ అశోకమెహతా పశ్చిమ బెంగాల్ యువజన విద్యార్థి మహాసభను ప్రారంభిస్తూ అన్నారు. కేరళ ప్రజా ఉద్యమాన్ని బలపరుస్తూ యీ మహాసభ ఏర్పాటైంది.

కమ్యూనిస్టు పార్టీలో సరుకెంత ఉంది, బలమెంతఉన్నది అన్నవిషయం యీపాటికైనా ప్రజలు గ్రహించాలని శ్రీ మెహతా అన్నారు- కేరళ ప్రజల పరిస్థితి పీటవేసి కూర్చోబెట్టి పొగవేసినట్లుందని శ్రీ మెహతాఉపమించారు.

రాజ్యాంగ నియమాల ప్రకారం అవసర పరిస్థితిలో అధ్యక్షుడు జోక్యం గైకొనవచ్చుననీ కేరళలో అత్యవసర ప్రమాదస్థితి పోనీ లేదనుకున్నప్పటికీ అవసర పరిస్థితి అయినా ఉన్నదనీ శ్రీఅశోకమెహతా అన్నారు.

రెండున్నరేళ్ళ కమ్యూనిస్టుపాలన ఫలితంగా కేరళ ప్రజాఉద్యమం ఉవ్వెత్తునలేచి అలలు అలలుగా వ్యాపిస్తున్నదనీ ఎన్నికలకోసం మరో రెండున్నరేళ్ళు ఆగాలంటే యీలోపల ప్రజల గొంతుకలు నులిమివేయబడ్డాయనీ శ్రీఅశోక మెహతా హెచ్చరించారు-

కేరళ సమస్యల్ని వేటినీ తాము పరిష్కరించజాలని పరిస్థితిలో ఉన్నారు కాబట్టి కమ్యూనిస్టులు ఇప్పుడు ఎన్నికలంటేభయపడుతున్నారని కూడా ఆయన అన్నారు-

ఈమహాసభలో తిరుకొచ్చిన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ కూడా మాట్లాడుతూ వచ్చే నెలలో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికల్ని కేరళప్రభుత్వం వాయిదావేసిన వార్తను ప్రస్తావించారు-ఇప్పటి కేరళ మంత్రులు చాలామంది యీ మున్సిపాల్టీనుండి ఎన్నికైనవారే. మున్సిపల్ ఎన్నికలిప్పుడు జరిపిస్తే కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల్లో ఓడడం ఖాయం. అందుకే యీఎన్నికలు వాయిదా వేయబడ్డాయన్నారు. ఏవైనా కష్టనిష్ఠురాలుంటే ప్రభుత్వముతో ప్రతిపక్షులు చర్చించవచ్చునన్న శ్రీఆయమోమ్ ప్రతిపాదనను పేర్కొని శ్రీమినన్ అసలు జనరల్ ఎన్నికల వ్యవహారం తప్ప ఇంకేమి చర్చించే అవకాశంగాని అవసరంగాని ఉన్నది అని ప్రశ్నించారు.

ప్రజాభిప్రాయాన్ని గుర్తించికేరళ ప్రభుత్వము రాజీనామా ఇవ్వాలని కోరుతూ యీ మహాసభలో తీర్మానించబడింది లేదా కేంద్రప్రభుత్వము ఉండాలని అర్థించబడింది.

బొంబాయిలో నిన్న శ్రీమన్నాత్ పద్మనాభన్ ఢిల్లీకివెళ్తూ ఒక సందేశమిచ్చారు - కేరళలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ మన్నవకు, ప్రాథమిక మానవతా గౌరవ పరిపాలనకు గాను ప్రజాఉద్యమం సాగుతున్నదన్నారు- శ్రీ పద్మనాభన్ వయస్సు 82 సంవత్సరాలు.

ఇంగ్లీషు పార్టుహోండ్, టైపురైటింగ్ ప్రభుత్వ పరీక్షలు

హైదరాబాద్, జులై 18

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణ రాష్ట్రబోర్డుచే నిర్వహించబడు ఇంగ్లీషు పార్టుహోండ్, టైపురైటింగ్ ప్రభుత్వ పరీక్ష [తెలంగాణాప్రాంతం] లు 1959 జులై 27వ తేదీనుంచి 31వ తేదీ [రెండురోజులు కలుపుకొని] వరకు దిగువ విధంగా జరుగుతాయి. ఇంగ్లీషు పార్టుహోండ్ పరీక్షలు హైదరాబాద్ మింటు కంపౌండులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోనూ, టైపురైటింగు పరీక్షలు కాచిగూడా రైలుస్టేషను సమీపంలోని ప్రభుత్వ వాణిజ్య పాఠశాలలోను ఏర్పాటుచేయబడుతాయి.

ఇంగ్లీషు పార్టుహోండ్ - 1959 జులై 27, 28 వ తేదీలలో.

ఇంగ్లీషుటైపురైటింగ్ [నిముషానికి 40,50 పదములు] 1959 జులై 29 వ తేదీన-

ఇంగ్లీషు టైపురైటింగ్ [నిముషానికి 30 పదములు] 1959 జులై 30, 31వ తేదీలలో.

ఈ పరీక్షలకు గుర్తింపబడిన సంస్థల ద్వారా హాజరవుతున్న అభ్యర్థులు తమ పరీక్షానుమతి పత్రాలను తమకు సంబంధించిన సంస్థ అధిపతి నుంచి పొందవచ్చు. ప్రైవేటు అభ్యర్థులకు వారు దరఖాస్తు ఫారంలో పేర్కొన్న చిరునామాకు అవిపంపబడతాయి.

కొత్తపార్టీలు రావచ్చు పోవచ్చు స్థిరమైనది కాంగ్రెసే

స్వతంత్ర పార్టీనిగూర్చి ముఖ్యమంత్రి వ్యాఖ్య: నెహ్రూరాక సందర్భంగా కమ్యూనిస్టులు ప్రదర్శనలు జరుపడం విజ్ఞతకాబోదని ప్రస్తావన

కర్నూలు, జులై 18

మనదేశంలో వయోవృద్ధుడైన రాజనీతిజ్ఞుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారి కొత్తగా స్వతంత్రపార్టీ అను రాజకీయ పక్షాన్ని స్థాపించడానికి పూనుకోవడం విచారకరమని నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

రాజాజీ ఎన్నాళ్ళుగానో కాంగ్రెసులో అగ్రగణ్యులుగా వ్యవహరించారు. కాంగ్రెసులోనేఉండి ఆయన పోరపాట్లను సరిదిద్దాలి. ఆయన వలన పక్షాన్ని ప్రభావాన్ని నెహ్రూ మీద పంత్‌మీద ప్రయోగించి పార్టీని సక్రమపరిచి ఉండాల్సింది అని శ్రీ సంజీవ రెడ్డి పేర్కొంటూ "ఎన్నోపార్టీలు రావచ్చు పోవచ్చు, కాని కాంగ్రెసు మాత్రమే స్థిరంగా నిలుస్తుంది" అన్నారు.

నిన్న కర్నూలుజిల్లా కాంగ్రెసు కమిటీ భవనానికి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపనకావిస్తూ దేశరాజకీయ పరిస్థితిని సమీక్షించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ రానున్న సందర్భంగా కమ్యూనిస్టు పార్టీవారు ప్రదర్శనలు నిర్వహించడానికి తలపెట్టిన విషయం ప్రస్తావించి ముఖ్యమంత్రి యీ ప్రదర్శనలు కమ్యూనిస్టు పార్టీకిగాని రాష్ట్రానికిగాని రాష్ట్ర ప్రజలకుగాని గౌరవ ప్రదాలు కావన్నారు. ప్రధాని నెహ్రూపట్ల యావత్తు ప్రజానీకానికిగల ప్రేమిడి యిలాంటి ప్రదర్శనలే జరిగితే కలుషితమై పోగలదని ఆయన అభిప్రాయం వెల్లడించారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులు విజ్ఞత ప్రదర్శించి తాము ఏవో ప్రదర్శనలు జరుపుతామని బెదిరింపులు మానివేస్తారని ఆశిస్తున్నానన్నారు-

శ్రీశైలం ప్రాజెక్టు మూడోప్రణాళికలో చేర్పించబడి మూడో ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని కూడా శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

రాష్ట్రపతి హైదరాబాద్ మకాం సందర్భంగా కర్నూలు, శ్రీశైలం కూడా వస్తారని ఆయన అన్నారు.

నిన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి కర్నూలు జనరల్ ఆసుపత్రిలో ఉయ్యాలవాడి చికిత్సా విభాగానికి గల భవనం ప్రారంభిస్తూ ప్రతిజిల్లా వైద్యశాల ఆసుపత్రుల్లోను రాష్ట్ర ప్రభుత్వం ఉయ్యాలవాడి విభాగాల్ని ఏర్పరచ దలుస్తున్నదన్నారు. తెలంగాణ ప్రాంతంలోని జిల్లా ఆసుపత్రుల్లో సౌకర్యాలు అధికంచేస్తూ వాటిని అభివృద్ధి పరచడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్లాయన ప్రకటించారు.

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషను

కార్యవర్గం ప్రకటన

న్యూఢిల్లీ, జులై 18

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు యీ దిగువ కార్యవర్గాన్ని నేడు ప్రకటించారు:

సి-ఎన్- చిత్తరంజన్ [మద్రాసు], ఆర్- సంపత్ [ఆంధ్రప్రదేశ్], హెచ్. ఎస్. సూర్యనారాయణరావు [మైసూరు], జి- ఎన్- చౌదరి [బిహార్], ఐ- ఎం- బాప్నా [రాజస్థాన్], తారాచంద్ గుప్త [పంజాబ్], మరో సీటు తర్వాత ప్రకటిస్తారు.

రాజస్థాన్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యదర్శి అగు బాప్నాను ఫెడరల్ కార్యవర్గానికి కోఆప్టు చేసుకున్నారు-

బెంగుళూరు మహాసభ తీర్మానం ప్రకారం సహకారస్థాయిలో వార్తా పత్రికల స్థాపన విషయమై మార్గదర్శకంగా ఉండేందుకు యీ దిగువ వారితో ఒక కమిటీ ఏర్పాటైంది:

కె- వి- చక్రవేర్తి, ఆర్- నరసింహన్, ఎం-ఆర్- కులకర్ణి, ఆర్- కె- శర్మ, సి-ఎన్- చిత్తరంజన్, కె- డి- ఫ్రిగర్, వై- దిల్కుర్కార్.

తెలంగాణ రాజకీయ బాధితుల విశేష ప్రాధాన్యం

వారు నిజామును రజాకార్లను కమ్యూనిస్టుల్ని ఎదిరించి భారతైక్యతను సాధించారని శ్రీ ప్రేంరాజ్ యాదవ్

హైదరాబాద్, జులై 18

తెలంగాణ రాజకీయ బాధితుల కన్వీనర్ శ్రీ ప్రేమ్‌రాజ్ యాదవ్ ఇలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి జనరల్ సెక్రటరీ శ్రీ వి.బి. రాజు గార్లతో తెలంగాణ రాజకీయ బాధితుల సమస్యలు నేను జూన్ నెల 11వ తేదీన చర్చించినప్పుడు అన్ని కోరికలు ఒప్పుకున్నామని నమ్మకం యిచ్చారు.

ఇటీవల 22 జూన్ పత్రికా విలేఖర్ల సమావేశములో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో ప్రభుత్వము, రాజకీయ బాధితులకు గలిగించదలచుకున్న సౌకర్యాలన్నీ ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తిస్తాయని స్పష్టంగా చెప్పారు. దీని ప్రకారమే రాజకీయ బాధితులకు ఉద్యోగాల విషయముల గురించిగూడ ప్రభుత్వము ప్రకటనలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన పోరాటంలో పాల్గొనిన వారికి గూడ యీ సౌకర్యాలు వర్తిస్తాయని ప్రకటించబడింది.

కాని యీనెల 9వ తేదీన దినపత్రికల్లో 1942 వరకు భారతదేశ స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనిన రాజకీయ బాధితుల పిల్లలకు స్కాలర్‌షిప్పు వగైరాలు యివ్వటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినట్లు ప్రకటించబడినది.

తెలంగాణ రాజకీయ బాధితులకు రాష్ట్ర కాంగ్రెస్ వాయకులు ఇచ్చిన హామీలకు ఇది పూర్తివిరుద్ధం. ఈ విచక్షణకు కారణమేమిటో బోధపడటం లేదు.

హైదరాబాద్ స్టేటు 1948 లో భారతదేశములో లీనమైన విషయము అందరికి విదితమే. ఇక్కడి ప్రజలు 1938-1942-1947 ల ఉద్యమాలలో పాల్గొని అనేక బాధలకు గురైనారు. వీరందరి త్యాగఫలితంగా హైదరాబాద్ ప్రజలకు విముక్తి లభించినది. అంతేకాదు భారతదేశం ఐక్యత సంరక్షింపబడినది.

కాగా భారత జాతీయ కాంగ్రెసు 1921-1931-1942 వరకే నిర్వహించిన ఉద్యమాలలో పాల్గొనిన వారికే రాజకీయ బాధితులనడం తగదు. స్టేటు కాంగ్రెసు ఉద్యమంలో రజాకార్లను కమ్యూనిస్టులను, ఎదిరించిన హైద్రాబాద్ వీరులుగూడ రాజకీయ బాధితులుగా ప్రభుత్వము గుర్తించక పోవడం శోచనీయం.

పోలీసు యాక్షన్ వరకుగల రాజకీయ బాధితులను అందరినీ గమనించాలని కోరుతున్నాను ఈ మధ్య పి.సి.సి. కూడా రాష్ట్రప్రభుత్వానికి తెలంగాణ రాజకీయబాధితుల్నికూడా గుర్తించాలని సిఫారసుచేసి ఉండడం అభినందనీయం- కాగా తెలంగాణ రాజకీయ బాధితులను సమానదృష్టిలో ఉంచుకొని స్వామి రామానందతీర్థ అధ్యక్షతన జరిగిన రెండవ కన్వెన్షన్ తీర్మాన ప్రకారం భూములు, ఉద్యోగాలు, వారి పిల్లల విద్యాసౌకర్యాలు వగైరాలు తక్షణమే ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను."

10 వ సంయుక్త వారము

స్త్రీల ఉదాత్తను ఉత్తమ సాంప్రదాయ పద్ధతిలో వివరించిన చిత్రం...

ప్రతి స్త్రీ చూచి కుటుంబములో భేదాలను సరిచేసుకునే పద్ధతిని సూచించే చిత్రము.

నవళ క్తి ఫిలిమ్స్ వారి

మాయంబేమహాలక్ష్మి

నటీ నటులు:
జమున, గుమ్మడి, గిరిజ, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకళ, కృష్ణారావు, ఆదోని లక్ష్మి

సాగర్ హైద్రాబాద్ చిత్రా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-15, 6-15 మరియు 9-30 గం॥

(Nima) నవయుగ రిలీజ్.



హైదరాబాదు లోని పురాతన బ్యాంకింగ్ సంస్థ

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

ఆకర్షణీయమైన వడ్డీ రేట్లకు డిపాజిట్లు తీసుకోబడును.
సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2½ శాతము
స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2 శాతము
విచారణపై ఫిక్స్‌డ్ మరియు కాల్ డిపాజిట్లకు
ప్రత్యేకమైన రేట్లు ఇవ్వబడును.
నవీన కిరాయ పద్ధతులపై మీ విలువగల
ఆభరణముల నిల్వచేయుటకు
సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ప్రపంచములో ఎచ్చటికయిన, సముద్రము
విమానము మరియు రైలు ప్రయాణములు
చేయుటకు మా ట్రావెల్ డిపార్టుమెంటు
ఏర్పాట్లు చేయబడును.
సంప్రదించండి; టెలిఫోన్ నెం. 4653

పూర్తి వివరములకు: ఎ. సీతారామయ్య
సెక్రెటరి.
(Saba) టెలిఫోన్: 4040 & 4041.

20 వ సంయుక్త వారము.

"దానం చేస్తాడూ దానం! ఇంకా పీడికి దాణా ఎవడిస్తాడో చూస్తాను"

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు.

దర్శకత్వం: టి. ప్రకాశరావు: ప్రొడ్యూసర్: ఎ. వి. సుబ్బారావు.

కమల్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైదరాబాద్. సికిందరాబాద్, వరంగల్.

నేడు 3 ఆటలు. 2-15, 6-15, 9-30 గం॥

(Trupix) నవయుగ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రజల కోరికపై 5 రోజులు మాత్రమే.

అశేష ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రము.

నవకేతన్ వారి

*** కాలాపాని ***

తా॥ దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, ఆగా. సప్రూ.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా. సంగీతం: ఎస్. డి. బర్మన్.

ప్రభాత్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

నేటి రాత్రి కార్యక్రమము

405-4 మీ (740 కిలోసైకిళ్లు)

సోమవారం, జూలై 20

ఉ॥ 6-30 సుప్రభాత్ [ఎ.ఐ], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు, 7-00 తె-వా, 7-15 పాండురంగ్ పరాశే: సితార్, 7-45 సంగీత శిక్షణ, 8-00 [illegible], 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ [illegible] పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [విజయ వాడ నుండి రిలే], 1-00 తె-ఆంజనేయులు: వీణ, 1-30 పాండురంగ్ పరాశే. సితార్, 1-50 తె-వా, 2 00 పరొయిలిన్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలా కార్యక్రమం, 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వినోద కార్యక్రమము [హిందీ], 7-00 తె-వా, 7-15 కథానిక [ఉర్దూ], 7-30 యూనివర్సిటీలకు, 7-45 త్యాగరాజ ప్రహ్లాద భక్త విజయము సంగీత నాటిక [విజయవాడ నుండి రిలే], 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 'అపరాధి' నాటిక [మద్రాసు నుండి రిలే], 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసైకిళ్లు]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 లలిత్ సంగీత్ [రి], 2-20 తె ఆంజనేయులు: వీణ, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

3.45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసైకిళ్లు]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, జానపద గేయం, పచ్చిఎరువులు, రసాయనిక ఎరువుల వాడకం వ్యవసాయ గోష్ఠి, విశాఖ వీచికలు, శతక పఠనము: వేమన శతకము, విజ్ఞాన తరంగాలు, ప్రణాళికకు సహాయము మీకే సహాయము, ఫిల్మ్‌గీతం [రి], ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? కోళ్ల పెంపకం సూచనలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత్ సంగీత్: పి.వి. విఠల్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 పాండురంగ్ పరాశే: సితార్ [హైదరాబాద్ నుండి రిలే], 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఈమని శంకరశాస్త్రి: వీణ (రి), 1-30 గాత్ర సంగీతం (రి) ఎన్ సి. వసంత కోకిలం, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి, నుంద రి తంవి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు [రి], 3-45 పాఠశాలలకు [హైదరాబాదు నుండి రిలే] 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 విశ్వవిద్యాలయాలకు, 7-45 రేడియో నాటిక వారం, 9-00 ఆం-వా, 9-15 కరియప్ప ప్రసంగము, 9-30 "అపరాధి" నాటిక [మద్రాసునుండి రిలే], 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చింతకుంట-మోసాల మధ్య రోడ్డు

రు. 26 వేలతో నిర్మాణానికి పథకం

హైదరాబాద్, జులై 18

నిజామాబాద్ జిల్లాలోని చింతకుంట-మోసా గ్రామాలను కలుపుతూ 26 వేల రూపాయల వ్యయంతో ఒకరోడ్డును వేయుటకు ప్రభుత్వం పథకాన్ని మంజూరుచేసింది-

ఈ వ్యయంలో సగభాగం భారత ప్రభుత్వం భరిస్తుంది మిగతాసగాన్ని రాష్ట్రప్రభుత్వం మరియు ఈ ప్రాంత ప్రజలు సమంగా భరిస్తారు.

గద్వాలలో కళాశాల ఆవశ్యకత

ప్రణాళికా సప్తాహసభలో శ్రీ పాగ పుల్లారెడ్డి వివరణ

గద్వాల, జులై 18

స్థానిక ప్రభుత్వోన్నతపాఠశాలలో ప్రణాళికా సప్తాహ మహాసభ 12వ తేదీన జరుపబడినది. మహాసభకు మహబూబ్‌నగర్ జిల్లా ప్రణాళికాధ్యక్షులు శ్రీ పాగ పుల్లారెడ్డి అధ్యక్షతవహించిరి. గద్వాలఅసిస్టెంటు కలెక్టరు శ్రీ రమేశ్ ప్రభోదగు మహాసభను ప్రారంభించిరి తహశిల్దారు జి. నారాయణరావు బి-డి-ఓ శ్రీసూర్యనారాయణ స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బి-బి నాయుడు శ్రీ ప్రతాపరెడ్డి ప్రణాళిక లక్ష్యమును గూర్చి నిర్దిష్ట ప్రణాళికా రచన దేశాభ్యుదయమునకు యెట్లు దోహదకారియగునో ప్రణాళికా పరిపూర్ణతకు ప్రజల బాధ్యత యెంతవరకు కలదో అను విషయమునుగూర్చి ఉపన్యాసముల నిచ్చిరి-

అసిస్టెంటు కలెక్టరు తమ ప్రారంభోపన్యాసములో ప్రణాళిక కేవలము ధనవ్యయమునకు కాదనీ అది మానవ జీవితోన్నతికి సహకారియై మానసిక పరివర్తన కలిగించుననీ ఆనాడు ధైర్య సాహసములు ప్రకటించి బ్రిటిషువారిని తరిమిన ప్రజలీనాడు మానసిక దౌర్బల్యమునకు లొంగక ప్రభుత్వ ప్రణాళికా రచనను అర్థము జేసుకొనవలసినదనీ కోరిరి.

శ్రీ పుల్లారెడ్డి మాట్లాడుతూ తాలూకా అభివృద్ధిని ప్రస్తావించారు. గద్వాల-ఆలంపూరు తాలూకాలు కృష్ణా తుంగభద్రల మధ్యస్థమగుటచే రాళపోకలకు యిబ్బందియుండి అభివృద్ధికి యెక్కువ అవకాశము లేకపోయినదనీ అట్టి పరిస్థితి యికముందు యుండబోదనీ నుడివిరి. తుంగభద్రా జలాలు పూర్వము అనుకున్నట్లు గద్వాల ఆలంపురము తాలూకాలకు యివ్వమని మైసూరు ప్రభుత్వము చెల్లదని చేసినదనియు దీనికి ప్రజలనుండి తీవ్రనిరసన కావలెననియు అవసరమైతే దానిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి తుంగభద్రానదీ జలాలు యీ తాలూకాలకు వచ్చునట్లు చూడవలయుననియు ప్రజలకు విన్నవించిరి. మహాసభకు యెక్కువగా వచ్చిన విద్యార్థులనుద్దేశించి గద్వాలలో కళాశాల స్థాపన అవసరమెంతైన కలదనియు మిక్కిలి దారిద్ర్యముతో బాధపడుచు పైచదువు చదువలేని విద్యార్థులకు పైకళాశాల మహోపకారి కాగలదనియు దానిని స్థాపించుటకు విద్యార్థుల యొక్క ఉదారులగు తాలూకా పౌరులయొక్క సహాయమెంతైన అవసరమని దానికి సాయశక్తులకృషి చేయగలందులకు అందరిని కోరారు.

కరీంనగర్ లో

కరీంనగరంజిల్లా వివిధ పాఠశాలల విద్యార్థిజనం ప్రణాళికా ప్రచార వారోత్సవ సందర్భంగా చూపించిన ఉత్సాహం ఐకమత్యం నిజంగా అపూర్వమనిపించింది.

ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలా విద్యార్థి విద్యార్థినీ జనంతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ బృందంకూడా పట్టణమంతా ప్రచార వార నినాదాలతో ఊరేగింపు జరిపి బహుళార్థ సాధకోన్నత పాఠశాలమైదానంలో సమావేశమైనారు. జిల్లా విద్యాశాఖాధికారిణితోసహా ఉపన్యాసకులు శ్రీ అంజయ్య అధ్యక్షతన ఉపన్యాసముల నొసగిరి. అనంతరంవినోద కార్యక్రమాలు జరిగాయి. చలనచిత్ర ప్రదర్శనంకూడా జరిగింది.

గుస్‌గల్ లో

పంచవర్ష ప్రణాళిక ప్రచారవారోత్సవము పాఠశాల బాలుర ప్రశాంత్ ఫేరిలో ప్రారంభమైనది. ఉదయము అధ్యాపక బృందము విద్యార్థులకు ప్రణాళిక ఆవశ్యకతనుగూర్చి బోధించిరి. మధ్యాహ్నము బహిరంగసభ శ్రీ డి-వై చాన్సెలర్ (ప్రధానోపాధ్యాయుడు) అధ్యక్షతన జరుపబడెను. శ్రీహరికిషన్ రెడ్డి (సర్ పంచ్) ఖుర్షేద్ (బి-ఎల్-డబ్ల్యు), జర్మయ్య, మోహన్ రెడ్డి విద్యారణ్యము మాట్లాడిరి. పంచాయతీ కమిటీ అధ్యక్షులచే మిఠాయి బాలురకు పంచబడెను.

కాశ్మీర్ వరదల్లో మృతులసంఖ్య 104

5 వేల కానళ్ల పంటభూమి జలమయం

జమ్మూ, జులై 18

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలోయిటీవలి వర్షాలు, వరదలమూలంగా చనిపోయినవారి సంఖ్య 104కు పెరిగింది. పూంచ్ ప్రాంతములో చనిపోయిన వారిసంఖ్య 45- వీరిలో 25 మంది మండి అనుచోట ఒకవాగు అర్ధరాత్రి పొంగి నిద్రిస్తున్న వారితోగలగుడిసెలు కొట్టుకొని పోయినందున మరణించారు.

దాదాపు 5 వేల కానళ్ళ పంట భూమి వరదనీట మునిగిపోయింది. ఎన్నో ఇండ్లు కొట్టుకుపోయాయి-

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

19-7-1959 ఆదివారము నుంచి 25-7-1959 శనివారము వరకు

గ్రహగతి:- కర్కటకములో రవి, బుధులు-సింహములో కుజ, శుక్రులు-కన్యలో రాహువు- తులలో గురుడు- ధనుస్సులో శని-మీనములో కేతువు-ధను, మకర, కుంభ, మీనములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమయిన కాలము, సుఖము ఇనుమడించి యుంటుంది. ఆరోగ్యము బాగుంటుంది. కుటుంబ పీడ, క్లేశము, లోకుల చూపులో చులకనయగుట, వైకల్యము సంప్రాప్తమవుతవి. 20,21 తేదీలు మంచివి. అశ్విని-నవీనకార్యచింత, 20 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయా పేక్ష, 24 బంధుదర్శనము, భోజనము విద్యా ప్రసంగము, ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగం, భరణి-ప్రాధికారాభివృద్ధి, 20 బంధుదర్శనం, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, సాహస కార్యాచరణము 24 బంధుదర్శనం. లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట 25 ఇష్టమిత్రగోష్ఠి, కేళీ విలాసము. కృత్తిక- స్వప్రజ్ఞా కార్యాలోచనము 20 బంధుదర్శనము, ధన లాభము 21 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యాను కూలత 26 బంధుదర్శనము. అన్యస్థల నివాసము, ఇష్టమిత్రగోష్ఠి, కేళీ లోలత్వము.

వృషభం:

కృత్తిక 2,3,4 పాదములు,

రోహిణి, మృగశిర 1,2 పాదములు,

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది సంపత్పదమయిన కాలం. శుభయోగము కొనసాగుతుంది. సుఖము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని విడువని వ్యయము, హాని, శత్రుభీతి, ఇనుమడించిన దుఃఖము సంప్రాప్తమవుతవి. 22,23 తేదీలు మంచివి. రోహిణి-ఆకస్మిక ధనవ్యయము 21 బంధుదర్శనం, అప్రియ వార్తాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము 25 బంధుదర్శనము. మానసోల్లాసము. మృగశిర-ఈప్సిత కార్యవిఘ్నము 21 బంధుదర్శనము, అనవసర ప్రసంగములు 22 ఇష్టమిత్రగోష్ఠి, నీచకార్యప్రీతి.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదములు

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభంతో అంతమవుతుంది. సుఖప్రదమయిన కాలము. లాభం ఇనుమడించి యుంటుంది. సంపద్యోగముఅవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని కలహం. భీతి, దండుగలు సంప్రాప్తమవుతవి 19,24,25 తేదీలు మంచివి. ఆర్ద్ర-మనస్సున కస్థైర్యము. 22 బంధుదర్శనము, చంచల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము పునర్వసు-చిత్తవిభ్రాంతి 22 బంధుదర్శనము, చపలత్వము 23 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాదం.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది అదృష్టము కలసివస్తుంది సుఖము ఇనుమడించి యుంటుంది కాని వ్యయం కూడా ఇనుమడించియుంటుంది కలహము, స్థానచలనము, నిర్బంధవర్తిస్థితి సంప్రాప్తమవుతవి. 19,20,21 తేదీలు మంచివి. పుష్యమి- నాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి 19 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్య వస్తు ప్రాప్తి. 23 బంధుదర్శనం, మృదుమధుర పదార్థ భక్షణము, ఇష్టమిత్రగోష్ఠి, ఇతరుల వలన శ్రమ, ఆశ్లేష- అకస్మిక రాజసన్మానము. 19 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము 23 బంధుదర్శనము, సంఘములో గౌరవము 24 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమయిన కాలము. కాని అనారోగ్యము వెన్నంటి యుంటుంది. కలహము, ఆపద, హాని, పీడ, వ్యయము, శోదము సంప్రాప్తమవుతవి. 20, 21, 22, 23 తేదీలు మంచివి. మఘ- యత్నీకృత కార్యసాధనము. 20 ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 24 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ, పుబ్బ- నూతన కార్యనిర్మాణము, 20 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 24 బంధుదర్శనము వర్తకజన స్నేహము. 25 ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. ఉత్తర-ప్రయత్నముతో కార్యసాధనము 20 బంధుదర్శనము ధనలాభము. 21 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 25 బంధుదర్శనము నాట్యదర్శనము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది ఐశ్వర్యప్రదమయిన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది- సంతోషము ఎడతెగకుండా ఉంటుంది కాని అనారోగ్యముకూడా ఉంటూనే ఉంటుంది. సంతాపము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 22,23,24 25 తేదీలు మంచివి. హస్త- వంచకులైన మిత్రులవల్ల మోసము. 21 బంధుదర్శనము అధికవ్యయము ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థ భక్షణము. 25 బంధుదర్శనము ధనలాభము- చిత్త-విచిత్రవస్తులాభము, 21 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట. 22 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినవని చెడుట.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2,3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది సంపత్ప్రదమయిన కాలము. శత్రువులు నశించి పోతారు. కార్యజయము ఇనుమడించి యుంటుంది. సంతోషము కూడా ఇనుమడించి యుంటుంది కాని హాని, త్రిప్పట సంప్రాప్తమవుతవి. 19, 25 తేదీలు మంచివి. స్వాతి- రాజకీయ వ్యవహారభీతి. 23 బంధుదర్శనము. పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి. విశాఖ- రాజకీయ వ్యవహారాటంకము 22 బంధుదర్శనము వృథాశ్రమ 23 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము, కాని దరిద్రదశ, అవమానము, ధననష్టము, దుఃఖము, కార్యవిఘ్నము, హాని, క్లేశము సంప్రాప్తమవుతవి. 20, 21 తేదీలు మంచివి. అనూరాధ- నూతన వ్యాపార ప్రయత్నము. 19 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము 23 బంధుదర్శనం నీటికి సంబంధించిన వస్తులాభము, ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ. జ్యేష్ఠ-నూతన కార్యారంభము 19 బంధుదర్శనము ధననిక్కచ్చి ఇష్టమిత్రగోష్ఠి అకాలభోజనము 23 బంధుదర్శనము దేవతాభక్తి 24 ఇష్టమిత్రగోష్ఠి శ్వేతవస్తులాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. స్త్రీలాభము సమకూరుతుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని విరోధము, ఆపద, అనారోగ్యము, హాని, వ్యయము మోపు అవుతవి. 22, 23 తేదీలు మంచివి. మూల-మిత్రజనసహాయము 20 ఇష్టమిత్రగోష్ఠి మనఃశాంతిన్యము, 24 బంధుదర్శనం ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము, పూర్వాషాఢ- సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి 20 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగములు. ఇష్టమిత్రగోష్ఠి నిర్హేతుక శత్రుత్వము, 24 బంధుదర్శనము క్రయవిక్రయ నైపుణ్యము. ఉత్తరాషాఢ- మిత్రజన సల్లాపము 20 బంధుదర్శనము కాలాతిక్రమణభోజనము 21 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ 25 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమయిన కాలము, కాని అనారోగ్యము, సంతాపము, ధననష్టము, శోకము, వ్యసనము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 25వ తేదీ మంచిది. శ్రవణం- అకారణ శత్రుత్వము 21 బంధుదర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 25 బంధుదర్శనముధనలాభము, ధనిష్ఠ-కించిద్ధనలాభము 21 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము, 22 ఇష్టమిత్రగోష్ఠి అధికవ్యయము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమయి వ్యయంతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము, శత్రువులు నశించి పోతారు, ఆభరణ ప్రాప్తియుంటుంది- సంతాన యోగక్షేమములు చేలుగా వుంటవి. కాని క్లేశము, పొరపాటు. కలహము సంప్రాప్తమవుతవి. శతభిషం- యత్నీకృత కార్యాలస్యము. 22 బంధుదర్శనము భోజనంవల్ల నీరసము ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము- పూర్వాభాద్ర- ధన విషయమై ప్రయత్నము- 22 బంధుదర్శనము దేవతారాధన ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్తు సందర్శనము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము,

ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది- లాభప్రదమయినకాలము- కాని క్లేశము, చిత్తచాంచల్యము, వైరము, హాని, దరిద్రదశ, ద్విగుణీకృతభీతి సంప్రాప్తమవుతవి- 19వ తేదీ మంచిది- ఉత్తరాభాద్ర- రాజకీయవ్యవహార జయము. 19 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 23 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి మంద వ్యవహారములు. రేవతి- రాజకీయ వ్యవహార జయము- 19 బంధుదర్శనము ధనప్రాప్తి ఇష్టమిత్రగోష్ఠి కార్యము 23 బంధుదర్శనము సత్కథా శ్రవణము. 24 ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తా ప్రసంగము-

టెండర్ నోటీసు

దిగువచూపబడిన పనికిగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్‌వారు తమ కార్యాలయమునకు, విజయపురివారు, నల్గొండజిల్లా ఆంధ్రప్రదేశ్‌కు 4-8-1959 సాయంత్రం 4 0 గం॥ వరకు అందునట్లు సీల్డుటెండర్లు కోరుచున్నారు మరియు అదేరోజు సాయంత్రం 4-05 నిమిషములకు టెండర్లు తెరువబడును.

ఈ పార్టిక్యులర్ యొక్క "ఎ" క్లాసు కంట్రాక్టర్లు లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, పి. డబ్ల్యు. డి. లేక సెంట్రల్ పి. డబ్ల్యు. డి. మరియు వస్తువుల సప్లయి చేయుటకు రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లు టెండర్లు పంపుటకు అర్హులు. టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజన్, విజయపురి వార్తు వారినుండి సెట్టుకు రు. 5/- చెల్లించేయెడల 27-7-59 నుండి 3-8-59 (రెండు రోజులు కలుపుకొని) మధ్యన పని రోజులలో పొందవచ్చును.

ఫారమ్ ఆఫ్ కంట్రాక్టు - లమ్‌సమ్
పూర్తి చేయవలసిన గడువు - 20-11-59

పని పేరు.	చెల్లించవలసిన ధరావత్ పైకం
పెద్దవాగునదినుండి ఇసుక పోగుచేసి కుడికాల్వవైపు గల 76 నుండి 79 బ్లాకుల సమీపమున మిక్చర్స్‌కు మోసుకొని వెళ్ళుట.	రు 4,850/- (నాలుగు వేల మూడు వందల ఏబది రూపాయలు)

4 వ సంయుక్త వారము

ఏకగ్రీవముగా పొగడుచున్న ఉత్తమ చిత్రము.

బిమల్‌రాయ్ ప్రొడక్షన్సు వారి

*** సుజాత ***

తా॥ * నూతన్, * సునిల్‌దత్, *శశికళ.

దర్శకత్వం: బిమల్‌రాయ్, సంగీత: ఎస్. డి. బర్మన్.

జమ్‌ఖుడ్ మహల్ హైదరాబాద్. **అలంకార్** సికింద్రాబాద్.

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 గం॥ నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Nima) డిస్ట్రిబ్యూటర్స్ రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

4 వ సంయుక్త వారము.

"ప్యార్ జగానేవాలా నీంద్ చురానే వాలా"
"పట్లా సోట్ కరో"
"ఇస్క్ కా ఖూన్ చఢా"

మీరు ఇదివరలో చూడని మైపులకరించు హెలెన్ నృత్యాలు.

నిషాత్ ఫిలిమ్స్

*** జరబచ్‌కే ***

తా॥ జానీవాకర్, నందా, సురేష్, టానీవాకర్, పమ్మి & మురాద్.

దీపక్ మహల్ హైదరాబాద్. & **ప్యారడైజ్** (ఏర్పరంపిక్చర్స్) సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(NIMA) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

మీ అభిమాన థియేటరులకు
అతిత్వరలో రానున్నది.

గృహలక్ష్మి

రమణ బి.దేసాయి కృత
గృహలక్ష్మి
గీత: భరత్ వ్యాస్ · దిగ్దర్శకత్వం: రమణ బి.దేసాయి · సంగీత: అవినాష్ వ్యాస్ · కథ: కె.జి.పటేల్
కళాకారు: పద్మాబాయి · షాహు మోడక్ మరియు ఎకితా ప్రవార్
తా॥ పండరీబాయ్, సాహుమోదక్, లలితాపవార్.
(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేరాలు-శిక్షలు

మోసగాండ్ర జట్టు అరెస్టు

అర్జునప్ప అనువాని నాయకత్వాన నడుపబడుతున్న ఒక మోసగాండ్ర జట్టును జడ్చెర్ల తాలూకా పోలీసులు అరెస్టుచేశారు- ఈ జట్టువారు ప్రజల్ని మోసగించి వెండి బంగారు అభరణాల్ని కాజేస్తున్నారట. వీరు తాము కంసాలు రమని చెప్పుకొని పాత నగలకు పాలిష్ వేస్తామని తీసుకొని అసలు నగలను దాచి వాటిస్థానే నిగనిగలాడే దొంగనగల్ని ఇచ్చి మరపించి పరారీ అవుతున్నారు. వీరిపద్ద పోలీసులకు 50 తులాల వెండినగలు లభించాయి.

రోడ్ రోమియోల అరెస్టు

సాలార్జంగ్ దేవిడీవద్ద చార్మినార్ పోలీసులు 8 మంది రోడ్డు రోమియోలను అరెస్టుచేసి జెయిలుమీద విడిచిపుచ్చారు- వీరు దేవిడీవద్దచేరి "అల్లాం" ఊరేగింపు [మొహర్రం సందర్భంగా] చూడవచ్చిన ఆడవాళ్లను అవమానపరచడం ప్రారంభించగా పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

సూవెగనుల యంత్ర సామగ్రి

బొంబాయి, జులై 18

రుమానియానుండి సూవెగనుల అన్వేషణ మరియు త్రవ్వకానికి ఉపయోగించే యంత్ర సామగ్రి ఇక్కడికి సింధియా సామానుతో చేరనది.

బ్రాంచి పోస్టాఫీసు స్థాపన

నల్లగొండ, జులై 18

నల్లగొండ తాలూకాకు చెందిన ఆకారం గ్రామంలో యీనెల 14వ తేదీన బ్రాంచి పోస్టాఫీసు నూతనముగా శ్రీ బి.యస్. మూర్తి [నల్లగొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్] చే స్థాపించబడినది. ఈ బ్రాంచి ఆఫీసు నకు రెక్లు సబ్ ఆఫీసు క్రింద పనిచేయ లగదు.

నగర వార్తలు

కొబ్బరి కాయవర్తకుల హడ్తాళ్

పాలకొల్లు కాపురస్తులు ప్రముఖ కొబ్బరికాయ వర్తకులు రేపాక వెంకయ్య పరమపదించిన సందర్భంగా వారి ఆత్మశాంతిని కోరుతూ యిక్కడి కొబ్బరికాయల టోకువ్యాపారస్తులు 16 వ తేదీన మొత్తం కొట్లు మూసివేశారు.

సిటీ సోషలిస్టు పార్టీ

నగర సోషలిస్టుపార్టీ కార్యదర్శిగా శ్రీ జి- వి- కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. శ్రీ శివరత్న గోస్వామి సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. జిల్లా కమిటీకి ఎన్నుకోబడినవారు వీరు: సంతపురి రఘువీరరావు, బి. సత్యనారాయణరెడ్డి, బద్రి విశాల్ పిట్టి, అబ్దుల్ సుభాన్, శివరత్న గోస్వామి, కె సుబ్రహ్మణ్యన్ డి- నరసింహ, జి-వి- కృష్ణారెడ్డి, ఆగాబఖీర్ హసన్, వాగనాథ్.

దాల్ మిల్లుల వర్తకులు

హైద్రాబాద్ దాల్ మిల్లులు వర్తకుల ప్రతినిధివర్గం ఒకటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలిసి తమకు ఫ్యాక్టరీపట్టం, అమ్మకం పన్నులనుండి మినహాయింపును కోరింది. నగరంలోని సన్నకారు వర్తకులకు యిది చాల అవసరమని వారు చెప్పారు. ముఖ్యమంత్రి వారి వాదనను సెమ్మదిగా విని తాను చేయగలది చేస్తానని హామీ ఇచ్చారు.

ఎయిడెడ్ స్కూళ్ళకు ప్రావిడెంటు ఫండ్

ఇంతవరకూ ఆంధ్రప్రాంతంలో మాత్రమే అమల్లో ఉన్న విధానాన్ని తెలంగాణకు కూడా విస్తరింపజేస్తూ తెలంగాణలోని ఎయిడెడ్ స్కూళ్లకు కూడా ప్రావిడెంటు ఫండ్ వర్తింపని ప్రభుత్వం ప్రకటించింది. జులైనుండి అమల్లోకి వచ్చిన యీ వర్తమాన ప్రకారం తెలంగాణలోని పెన్షన్ లేని టీచర్లకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం లభిస్తుంది. తెలంగాణలో ఎయిడెడ్ పాఠశాలల్లోని అన్‌ట్రెయిన్డు టీచర్లకు కూడా యీ సౌకర్యం ఉంటుంది. అయితే కళాశాలలకు వర్తించదు.

అగ్నిప్రమాదం

నగరంలోని రెడ్‌హిల్స్ ప్రాంతములోగల సింగరేడి కాలరీల కార్యాలయంలో విద్యుచ్ఛక్తి విధానంలోపంవల్ల చిన్న అగ్ని ప్రమాదం సంభవించింది- యెక్కువగా నష్టము కలుగకుండానే అగ్ని నిర్వాపక దళం వారు వచ్చి మంటలార్పారు-

10 వ సంయుక్త వారము
అవార్డు బహుమతి పొందిన
ఉత్తమ నటులు నటించిన చిత్రము,
సుబోధ్ ముఖర్జి వారి
లా
మ్యారేజి
SUBODH MUKERJI PRODUCTIONS present
DEV ANAND
MALA SINHA
PRONOTI
ABHI

Love Marriage
DIRECTED BY SUBODH MUKERJI
MUSIC SHANKER JAIKISHAN
తా॥ దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రణతిఘోష్.
ప్యాలెస్
హైదరాబాద్.
అజంతా
సికింద్రాబాద్
ఆటల సమయాలు
3-30, 6-30 & 9-30 గం॥
ప్రకాష్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

పంచాయతీలు ప్రజలకు గార్డియన్లు వంటివి

పంచాయత్ కమీషనర్ శ్రీ మన్కోడి ఉద్బోధ

జగ్గయ్యపేట, జులై 18

పంచాయత్ కమీషనర్ (ఢిల్లీ) శ్రీ జి-ఎఫ్ మన్‌కోడి (ఐ-ఎ-ఎస్) 18వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్థానిక పరిపాలన శాఖఇన్‌స్పెక్టర్ జనరల్ తోసహా ఇక్కడికి వచ్చారు. పంచాయతీ కార్యాలయంవద్ద పంచాయతీ అధ్యక్షులు శ్రీ సామినేని విశ్వనాథం స్వాగతమిచ్చారు.

పంచాయతీ యింతవరకు నిర్వహించిన ప్రస్తుతం అమలుచేయుచున్న స్థానిక అభివృద్ధి కార్యముల వివరములను శ్రీ మన్‌కోడి తెలుసుకున్నారు. పంచాయతీ ఒక స్వంత ఫారెస్టును పెంచాలి. అందులో పెంచబడే చెట్లు ప్రజలకు వంటచెరుకుగాను వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగపడునవిగాను వుండాలి. వంటచెరకు కొరకు చెట్లను పూర్తిగా మాత్రం కొట్టివేయనీయకూడదు అప్పుడు వర్షాలుకూడా సకాలంలో వుంటాయి. "ప్రజలకు ముఖ్యంగా కావలసినది తమ గ్రామంలోని కార్యాలయాలకు పెద్దపెద్ద భవనాలుకాదు. వారికి ముందు జీవనోపాధికి వృత్తులుకావాలి. జీవన ప్రమాణం పెరగాలి. వారు ఉత్పత్తిచేసే వస్తువులకు సక్రమమైన ఆదాయము వచ్చేపదుపాయాలు కావాలి. ఈ గ్రామంలోని వారంతా ఈ గ్రామంలోనే తయారయ్యే బట్టలనే వాడాలని, ఇక్కడ చేతి వృత్తుల ద్వారా తయారగు వస్తువులనే వాడాలని ఒక నియమము పెట్టుకుంటే ఎన్నో వందల కుటుంబాలకు జీవనోపాధి కలుగచేసిన వారు కాగలరు. తమ సంతానం సుఖంగా జీవించాలని ప్రతి తండ్రి ఏ విధంగా శ్రద్ధవహించి కృషిచేస్తాడో అదే విధంగా ప్రతి పంచాయితీ తన గ్రామ ప్రజల గార్డియన్‌గా భావించి తన ప్రజలసుఖంకొరకే కృషి చేయాలి" అని ఆయన ఉద్బోధించారు.

ప్రారంభంలో పంచాయితీ అధ్యక్షులు ఒక వినతి పత్రమును సమర్పించారు. ఈ గ్రామమునకు అరు లక్షల రూపాయలకు పైగా ఖర్చు కాగల మంచి నీటి సరఫరా ప్రణాళికను మంజూరు చేసినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞత తెలియచేసి, త్రైనేజికొరకు ప్రభుత్వముచే అంచనా చేయించబడిన మూడు లక్షల ముప్పదినాలుగువేల రూపాయలలో మూడు వంతుల డబ్బును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల నిధినుండి యీ పంచాయితీకి విరాళంగా మంజూరు చేయించవలసినదనియు, మిగిలిన నాల్గవ వంతు డబ్బును యింటి పన్ను ప్రమాణమనుసరించి ప్రజలనుండి రెండు మూడు సంవత్సరములమీద అభివృద్ధి పన్ను ద్వారా వసూలు చేయుటకు అనుమతించవలసినదని కోరారు. తరువాత పంచాయితీ గ్రామాలలో రోడ్ల నిర్మాణము నిర్విఘ్నంగా సకాలంలో నిర్ణీత కార్యక్రమము ప్రకారం నిర్వహింపబడుటకు స్థానిక పరిపాలన శాఖయొక్క ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారి స్వాధీనంలో ప్రతి జిల్లాకు ఒక పవర్ రోడ్డు రోలరు మరియు యితర పరికరముల సెట్టు ఒక్కొక్కటి చొప్పున యైనను వుంచుటకు తగు యేర్పాటు చేయించవలసినదని కూడా కోరారు.

ప్రాచ్యభాషా మాధ్యమిక పాఠశాలల ఏర్పాటు

శ్రీ దుర్గామల్లేశ్వర ఓరియంటల్ మిడిల్ స్కూలు కమిటీ కృషి

(ప్ర- వి-)

విజయవాడ, జులై 18

ఇక్కడ ఇటీవల ఏర్పాటయిన శ్రీ దుర్గామల్లేశ్వర ఓరియంటల్ మిడిల్ స్కూల్ కమిటీతరపున పాతబస్తీలోని శివాలయం వీధిలోనూ, సత్యనారాయణపురం శివరావు వీధిలోనూ, సూర్యారావుపేట దోర్నకల్ మిషన్ రోడ్డులోనూ మూడు ప్రాచ్యభాషా మాధ్యమిక పాఠశాలలను ఈ నెలలో ప్రారంభించారు. ఈ నెల 16వతేదీన దోర్నకల్ రోడ్డులోని పాఠశాలలను డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి ప్రారంభించారు. ఈ మాధ్యమిక పాఠశాలలో 5 వందల మంది బాలబాలికలు అరవతరగతిలో చేరారు- దీనివల్ల మామూలు ఉన్నత పాఠశాలలలో రద్దీతగ్గవచ్చును. నీతి బోధ, డ్రాయింగ్ మొదలయిన నాలుగైదు విషయములు మాత్రం ఇక్కడఉండవు- తక్కినదంతా మామూలు చదువే- పోతే స్థానికంగా హైదరాబాదు హిందీ ప్రచార సభ నడుపుతున్న ఓరియంటల్ కళాశాలను పురపాలక సంఘం ఇటీవల తనస్వాధీనంలోకి తీసుకుని నడుపుతున్నది.

అరుణోదయ సంగీత నాట్య మండలి

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ గత 6. 7 లలో హైదరాబాదులో జరిపిన కార్యవర్గ సమావేశంలో స్థానికంగా నాటక కళాభివృద్ధికి కృషిచేస్తున్న అరుణోదయ సంగీత నాట్యమండలిని అఫిలియేటెడ్ సంస్థగా గుర్తించిందని నేడు అకాడమీ కార్యాలయ కార్యదర్శి అరుణోదయ అధ్యక్షులు శ్రీ ఇనటూరి కోటేశ్వరరావుకు తెలియజేశారు.

అరుణోదయ వార్షికోత్సవం మరు సంవత్సరం ఆగస్టునెల మూడవవారంలో శ్రీ ఆర్. వి- రామకృష్ణంరాజు అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సభలను ప్రారంభిస్తారు-

స్థానిక చాంబర్ ఆఫ్ కామర్సు తరపున శ్రీ సుంకర కనకారావును రైల్వేస్టేషన్ సలహాసంఘ సభ్యుడుగా ఇటీవల ఎన్నుకొన్నారు.

పే కమిషన్ నివేదిక

త్వరితంగా అందజేయమని కోరవలసినదిగా ప్రభుత్వానికి అపీల్

కొత్తఢిల్లీ, జులై 18

కేంద్ర పేకమిషన్‌ను వెంటనే నివేదిక అందచేయ వలసినదిగా కోరమని లేక తాత్కాలిక నివేదిక రెండవ భాగాన్నైనా అందజేయమని సిఫారసు చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని నల్గురు పార్లమెంటు సభ్యులు కోరారు. వీరిలోపేర్లు ఎస్. ఎమ్. పెర్జీ, ప్రభాకర్ కార్, రాజబహద్దుర్ గౌర్, అరవింద్ ఘోష్‌లాల్.

1957 సెప్టెంబర్‌లో పే కమిషన్ తన పనిని ప్రారంభించినది. ఇంకా అలస్యాన్ని చేయడంవల్ల ప్రయోజనం లేదని, ఇందువల్ల అసంతృప్తి పెరుగగలదని వీరు తమ అపీల్‌లో అభిప్రాయపడినారు.

హృదయవేదన

రాత్రింబగళ్ళు గడియారం తిరుగు విధముగా హృదయ చలనము జరుగుచుండును.

గడియారము తిరుగుట ఆగిపోయినట్లయితే దానిని బాగుచేయువాని దగ్గరకు తీసుకొని వెళ్ళెదరు.

హృదయ చలనము తగ్గిన వేగము తప్పుడుగా నున్న లేక సరిగా లేని యెడల లేక బాధగా యున్నట్లయితే మీరు వైద్యునివద్దకు వెళ్ళవలెను.

మీ హృదయ బాధకు అవయవములు సక్రమముగా పనిచేయుటకు స్వయముగా కాని లేక ఉత్తర ప్రత్యుత్తరములద్వారాగాని సంప్రదించండి.

ప్రఖ్యాతి వహించిన
హార్ట్ స్పెషలిస్టు
కవిరాజ్ పండిట్

దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి
Navaratna Kalpa Pharmacy
Jullundur City (India)

సెంట్రల్ రైల్వే నోటీసు

హైదరాబాద్ - న్యూఢిల్లీ మధ్యన నడుచు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలోని థైర్డ్ క్లాస్ పార్సియల్ ఏర్ కండిషన్డు కోచీలను వెంటనే రద్దుపరచబడును. కావున న్యూఢిల్లీ- మద్రాసుల మధ్యనగల ఏర్ కండిషన్డు సర్వీసు పూర్వపు ప్రకారము వారమునకు 4 రోజులు వుండును.

నేటిరాత్రి నేటిరాత్రి
ప్రేక్షకులు ఏకగ్రీవముగా పొగడుచున్న అత్యుత్తమ చిత్రము.
ఎ. ఆర్. జమీన్‌దార్ వారి
* తూఫాని తీరందాజ్ *

తా: శాంతకుమారి, కామ్‌రాన్, షేక్, నాసీర్, టమ్‌టమ్, మరియు నూతననటుడు కుమార్.
కృష్ణా పిక్చర్‌హౌస్ సుభాష్
హైదరాబాద్. హైదరాబాద్. ముషీరాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

అమ్మకపు ప్రకటన

హైకోర్టు ఆఫ్ జూడికేచర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నందు

ఒ. పి. నెం. 16 Of 1958

1956 చట్టము 1 ఇండియన్ కంపెనీల విషయములోను

మరియు

తాజ్ క్లేవర్క్స్ లిమిటెడ్ హైదరాబాద్ విషయములో

(లిక్విడేషనులో)

1958 ఒ. పి. నెం. 16 లోని దరఖాస్తు నెం. 219159 తేది 10-7-1959 న చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువుల ప్రకారము పై కంపెనీకి సంబంధించి దిగువ చూపబడిన లాట్లలోగల ఆస్తిని 30-8-1959 సాయంత్రం 4-30 గం॥ కు అమ్ముటకు గాను అఫీషియల్ లిక్విడేటర్, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారు విడిగా ఆర్డర్లు కోరుచున్నారు.

అమ్మకమునకు గల ఆస్తులు

లాట్ నెం. 1:- దోమలగూడ, హైదరాబాద్‌నందు గల భవనములు, స్థలము మరియు మిషనరీ, (పెంకు తయారుచేయుట, స్క్రీకరీ, కూజాలు, శానిటరీ వేర్ మరియు పంపులు) పూర్తి పరికరములు మరియు విడిభాగములు, పూర్తి చేయబడిన వస్తువులు మరియు ముడివస్తువులు-

లాట్ నెం. 2:- కుకట్‌పల్లి హైదరాబాద్ నందు గల 6 ఎకరముల 22 గుంటల స్థలము.

లాట్ నెం. 3:- పానిగాన్, ఆసిఫాబాద్, హైదరాబాద్ నందు గల 72 ఎకరముల 22 గుంటల స్థలము,

లాట్ నెం. 4:- కమ్‌తానవద్ద గల 21-0 ఎకరములస్థలము మరియు బెల్లోర బిదర్ వద్దగల గోదాము.

లాట్ నెం. 5:- కాంతానా, బిదర్ నందుగల 61 ఎకరముల 36 గుంటల ప్రదేశములో వైట్‌క్లే త్రవ్వకమునకు కాలుపాళ్ళు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం,
8-4-854, బర్కత్‌పుర, హైదరాబాద్.
తేది:- 15-7-1959.

(సం) టి. లక్ష్మయ్య
అఫీషియల్ లిక్విడేటర్,
హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

గమనిక:- స్థలములు, భవనములు, మిషనరీల గురించిన వివరములు మరియు అమ్మకపు నిబంధనలను అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం 8-4-854, బర్కత్‌పుర, హైదరాబాద్ నుండి పొందవచ్చును మరియు ఆస్తుల తనిఖీముందుగా నియామకమయిన తరువాత అన్ని పనిరోజులలో ఉ॥ 11-0 నుండి సాయంత్రం 4-0 గం॥ మధ్యన చేసుకోవచ్చును.

అతిత్వరలో
శ్రీరామ భక్త హనుమాన్, జింబో చిత్రముల సమర్పించిన బసంత్ పిక్చర్స్ వారి
మూడవ తెలుగు పౌరాణిక చిత్రము.
* వీరఘటోద్గజ *
(గేవాకలర్ సీనులు)

మీ అభిమాన థియేటర్లలో విడుదల
(NIMA) చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
ఉత్తమ చరిత్రాత్మక గాథా చిత్రము.
రవికళా చిత్రా వారి
రాణి రూప్‌మతి

తా॥ నిరూపరాయ్, భారత్‌భూషణ్, నళిని చొంకర్, అమర్‌నాథ్, బి. ఎమ్. వ్యాస్. ఉల్హాస్.
సంగీతం & దర్శకత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి.
లిరిక్స్: భారత్ వ్యాస్.
ఒకే పర్యాయము:
అశోక్ మనోహర్ షీష్‌మహల్
హైదరాబాద్. సికింద్రాబాద్. అమీర్‌పేట.
ఆటలు: 3-30 6-30. 9-30 గం॥
ప్రతిరోజు ఉ॥ 10 నుండి 12 గం॥ వరకు పెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

24-7-1959 న విడుదల
ఈ సంవత్సరమునకు కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము.
హృదయవిదారకమైన ఉత్తమ సాంఘికచిత్రము. మనోహరమైన నృత్యములు, ఇంపైన పాటలు.

నేషనల్ ప్రొడక్షన్స్ వారి
గోవిందాంటీ అమ్మాయి
(తెలుగు)
H. KRISHNA
తా: పద్మిని, రాజసులోచన, శివాజీగణేశన్, ఎన్. ఎన్. కృష్ణ, టి. ఎ. మధురం, దొరైస్వామి.
ఒకే పర్యాయం:
ప్రభాత్ అజంతా లక్ష్మి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
(Bahar) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

Edited Printed and Pudlished by NNarotham Reddy MA. for the Golkonda Publ)cation Ltd Golkonda Prrss Hydeabad AP